# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 5 మే 2025 సంపుటి : 23 సంచిక : 338 పేజీలు : 12 వెల : రూ.4.00




### సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాణ వాయువునిచ్చే

## పార్కులు ఎంతో అవసరం



- ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్ 2 లో దాదాపు 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వర పార్క్ , సమగ్ర పార్క్ లను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సంపూర్ణ ఆరోగ్యానికి కావలసిన ప్రాణవాయువును పొందుటకు, ఆహ్లాదభరితమైన వాతావరణానికి, ఆరోగ్యకరమైన జీవితానికి పార్కులు ఎంతో అవసరమని వివరించారు. నూతన కాలనీల ఏర్పాటుతోపాటు పాతకాలనీలలో పార్కుల కోసం ప్రత్యేకంగా వదిలిన స్థలంలో పార్కులు అభివృద్ధి చేసుకొనుటకు స్థానికులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, ఉషోదయ కాలనీ ఫేజ్ - 2 అధ్యక్షులు పి. పీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికాంత్, కోశాధికారి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కుమార స్వామి సభ్యులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరెంజ్ అలర్ట్...!

- 13 జిల్లాలకు వడగళ్ల వానలు పడే ఛాన్స్
- హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

**హైదరాబాద్ :** తెలంగాణలో రాగల నాలుగురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వడగండ్ల వానలు కురుస్తాయని పేర్కొంది.జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వచే అవకాశం ఉందని పేర్కొంది. దాంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ని జారీ చేసింది. అలాగే, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలో ఉరుము లు, మెరుపులు వానలు కురు స్తాయని తెలిపింది. ఈ క్రమం లో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ని జారీ చేసింది ఐఎండీ హైదరాబాద్. అలాగే, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ నెల 6, 7 తేదీ ల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్ జిల్లాల తో పాటు సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారా బాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్నగర్, నారాయణ పేట, గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది.

### బొల్లికుంటలో

## అక్రమ వెంచర్..!?



- అంతా తానై వ్యవహరిస్తున్న "ఓ పొలిటిషియన్" ..!
- అధికారులంతా మనోళ్లేనంటున్న అభయహస్తం ఇస్తున్నట్లు ప్రచారం...
- ఎవరేం చేయలేరనే తరహాలో ముందుకు సాగుతున్న ఆ పార్టీ నాయకుడు..
- చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్న అధికారులు

**వరంగల్ :** వరంగల్ జిల్లా ఖిల్లా వరంగల్ బొల్లికుంటలో యధేచ్ఛగా అక్రమ వెంచర్ దందా సాగుతున్నది. ఓ పార్టీ నాయకుడు అంతా తానై ఆ వెంచర్ వ్యవహారం నడిపిస్తున్నట్లు సమాచారం. అయితే సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆ వెంచర్ కు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వే నెంబర్ 471/%ఆ%/1/2 లలో నిబంధనలకు విరుద్ధంగా వెలిచిన వెంచర్ కు అధికారుల ఆశీస్సులు ఉండేలా సదరు నాయకుడు తమ అంగబలం అధికార బలం ప్రయోగిస్తున్నట్లు ప్రచారం సాగుతున్నది. అధికారులు సైతం వెంచర్ వైపు కన్నెత్తి కూడా చూడకుండా అన్ని రకాలుగా ఆశీర్వదిస్తుండటం బహిరంగ రహస్యంగా మారింది. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా వెలిచిన బొల్లికుంట వెంచర్ పట్ల అధికారులు తగు చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లాను

## సస్యశ్యామలం చేస్తాం

- అన్ని నియోజకవర్గాల్లో ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి
- పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నల్గొండ :** ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .ఆదివారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదల శాఖ బలపడేలా ముందుకెళ్తున్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టులలో పూడికతీత పనులు చేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు .ఎస్ ఎల్ బి సి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తామని, త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలా కాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము అధికారంలోకి రాగానే 1800 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనుల మొదలు పెట్టామన్నారు. అలాగే గంధమళ్ళ,ఉదయ సముద్రం ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని, కాళేశ్వరం పై పెట్టిన ఖర్చు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేదని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ ఇరిగేషన్ చెరువులు అన్నిటికీ మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరతను తీర్చేందుకుగాను ప్రతి సీ ఈ కింద 50 నుండి 100 మంది లస్కర్లను అవుట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూ సేకరణను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు. పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా , నిలిచిందని గత సీజన్లో 66 లక్షల 70000 ఎకరాలలో 153.5 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా, ఈ రబీ సీజన్లో 55 లక్షల ఎకరాలలో 127 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. దీంతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుండి 84% జనాభా కు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదని దీనిపై సన్న బియ్యం

-మిగతా 2లో

### మావోయిస్టులతో

## మాటల్లేవు మాట్లాడు కోవడాల్లేవ్

- రేవంత్ రెడ్డి సర్కార్కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?
- కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది
- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు
- కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ :** మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు.. వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీ సులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే." అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు.కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఈరోజు ఉదయం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.ఆపరేషన్ కగార్ విషయంలో

-మిగతా 2లో

### వర్షాలు కురవాలి

## అధిక దిగుబడులు రావాలి

**-పూజలు నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు**


**హైదరాబాద్ :** ఈ రోజు కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా నేడు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు గ్రామ ప్రజలతో కలిసి ఆలయం లో గణపతి పూజ 54 ప్రత్యేక కలశములు ఏర్పాటు చేసి దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకము దత్త హోమం నిర్వహించారు దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,అలాగే ప్రజలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, అలాగే సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నారు,వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు



## మొదటి పేజీ తరువాయి...

### కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టు

- -కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం
- పార్టీని బలోపేతం చేద్దాం
- -కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ పెద్ద పీట
- -రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తచాటాలి
- -సంగారెడ్డిలో జిల్లా కార్యవర్గ సమావేశంలో నీలం మధు ముదిరాజ్



**జిన్నారం/పటాన్ చెరు :** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.... సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన నర్సంపేట డిపో జేఏసీ నేతలు

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి
- చేయకుంటే మే 7 నుండి సమ్మె చేస్తాం



**నర్సంపేట :** ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మే7 నుండి నిరవధిక సమ్మె చేయబోతున్నట్లు నర్సంపేట డిపో జేఏసీ నాయకుడు కొలిశెట్టి రంగయ్య, గొలనకొండ వేణు, వేముల రవి, జీకే స్వామి, లడె శ్రీకాంత్ అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో అద్దె బస్సు డ్రైవర్లతో కలిసి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను డిపో ప్రధాన ద్వారం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించామన్నారు. మహాలక్ష్మీ పథకము విజయవంతం చేశామని, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న కూడా ప్రభుత్వానికి పేరు, ప్రతిష్టలు తీసుకొని వచ్చామన్నారు. మావి గొంతెమ్మ కోర్కెలు కాదని న్యాయమైన డిమాండ్లను అన్నారు. అందులో 90 శాతం ఆర్థికపరమైన అంశాలు కాదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు 2021 పీఆర్సీ 2025 పీఆర్సీ అమలు చేయాలన్నారు. ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్స్‌లు అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిపి అన్ని బకాయిలు చెల్లించాలని, సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, అద్దె బస్సుల మరియు ఎలక్ట్రికల్ బస్సుల డ్రైవర్లను, ఇతర సిబ్బందిని, అద్దె బస్సులను ఆర్టీసీలోకి తీసుకోవాలని వారన్నారు. సుదీర్ఘంగా పెండింగ్ లోనున్న సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమ్మె చేసే ఉద్దేశం జేఏసీకి లేదని, జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమ్మెను నివారించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పన్యా, రాజు, కొమ్మాలు, బీడీ రాజు, యుజిస్టర్, కొమురయ్య, సురేందర్, సునిత, సుమీల, నరేష్, సంతోష్, ప్రకాష్ అద్దె బస్సు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి వారి జాతర మహోత్సవం

**జగిత్యాల :** జిల్లాలోని ఇబ్రహీం పట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల స్థానిక గంగా పుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణా రావు జాతర మహోత్సవం నకు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ తధానంతరం గంగా పుత్ర సంఘ సభ్యులు కృష్ణా రావుకు శాలువాలు కప్పి పూల మాల వేసి ఎంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు, ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్‌లతో పాటు, ఏయంసీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, బుసా రాజేష్, లోక నరేందర్ రెడ్డి, గంగ నర్సయ్య, రాజేందర్, జితేందర్, మల్లేష్, మోహన్, అనిల్, నర్సయ్య, గంగా పుత్ర సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాను

# సస్యశ్యామలం చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** పై 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్యంలో వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. తనకు అత్యంత బాగా నచ్చిన పథకాలలో సన్న బియ్యం పథకం ఒకటని, ఇది పూర్తిగా పేదవాడి పథకం అని, పేదవాడు అన్నం తిని చల్లగా ఉన్నప్పుడే పేద ప్రజల సంక్షేమాన్ని చూసిన ప్రభుత్వంగా ప్రభుత్వం పేరు గడిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పైన రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఇతర ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధికంగా 1700 కోట్లు కేటాయించడం జరిగిందనితెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై 150 కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాల పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15 రోజుల పాటు సన్నబియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిస్టాపురం వరకు కాలువలను పొడగించినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్బీసీ లైనింగ్ కు 442 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తయితే, ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాలువ లైనింగ్ తో పాటు, కాలువలను వెడల్పు చేయాలని, తర్వాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు.పౌరసరఫరాలలో భాగంగా ఆంధ్ర నుండి వస్తున్న ధాన్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ఖమ్మం నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నదని, అక్కడి నుండి ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడే ఆస్కారం ఉందని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు. లస్కర్ల కొరతను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లాయిపల్లి, బున్యాదిగాని కాలువ తదితర కాలువల కింద నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు షట్టర్లు పనిచేయడం లేదని, గుర్రపు డెక్క ఎక్కువగా ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువల కింద భూ సేకరణ పనులు వేగవంతం చేసేందుకు 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు . మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని, మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసు కట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని ,అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెల్లి పాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, ఫోగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని ,ఏకెబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖ పై జరిగిన చర్చ సందర్భంగా దేవరకొండ పరిధిలోని రైస్ మిల్లర్లకు ఇదివరకే నిర్దేశించిన ధాన్యం కేటాయింపు లక్ష్యం పూర్తయినందున ధాన్యం కేటాయింపును పెంచి ప్రస్తుత రబీలో వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరారు .భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలులో తన నియోజకవర్గంలో ఎక్కడ తాలూ, తరుగు పేరుతో ధాన్యాన్ని తీయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కి సంబంధించి బునియాది గాని కాలువ, పిల్లాయిపల్లి కాలువలకు 500 కోట్లు ఇవ్వడం సంతోషమని, అయితే కాల్వపనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని , కాలువలకు సంబంధించి భూసేకరణ త్వరితగతిని పూర్తిచేయాలని, బస్వాపురం ప్రాజెక్టు భూసేకరణకు పెండింగ్లో ఉన్న నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆపరేషన్ ఓటీలను క్లియర్ చేయాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఎత్తిపోతలను గురించి ఆలోచించాలని , జంగిల్ క్లియరెన్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న కోటి 20 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయ సముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాలువను పొడిగించాలని, మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల కాలంలో ఫార్మ కంపెనీలు వస్తున్నాయని ,దీనివల్ల భూమి సారం కోల్పోతుందని, అందువల్ల వీటిని నిలువ నిలువరించాలని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లారీలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, తాలూ,తరుగు వంటివి తీయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు .రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్ మరియు సమాచార పౌరసమందల శాఖ ఇన్చార్జి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన సమస్యలపై సమాధానాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

## మావోయిస్టులతో

# మాటల్లేవు మాట్లాడు కోవడాల్లేవ్

**మొదటి పేజీ తరువాయి...**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్ధతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేధం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్చలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదన్నారు.

# రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన

**మొదటి పేజీ తరువాయి...** పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు.తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు.కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు. కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఎమ్మెల్సీ ఏసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరీ పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవెన్యూ శాఖ నందు ఐదుగురు అభ్యర్థులకు వైద్య ఆరోగ్య శాఖ నందు ఒక అభ్యర్థికి మంత్రి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ నందు కాంట్రాక్టు పద్ధతిన మెరిట్ ఆధారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. .ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ఎన్ఎస్పి అధికారులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం... ఎన్ఎస్పి అధికారులపై నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉత్తం పద్మావతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలు నిర్వహిస్తున్నప్పుడు పనులు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జలవనుల శాఖ అధికారులు సి ఈ, ఎస్ఈ, లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఫ్ట్ పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి అధికారులను మందలించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ను పనులపై పర్యవేక్షించాలని ఆదేశించారు .మరోసారి ఇలా నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై వేటు తప్పదన్నారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జునసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు.ఆరు దశాబ్దాలుగా పూడిక తీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గి పోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారు.ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సి ల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందన్నారు.మునేరు నుండి పాలేరు రిజర్వాయర్ కు వరద కాలువ ద్వారా పది టి.యం.సి ల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ ధర్మతేజ, జిల్లా ఎస్పీ నరసింహ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పత్రిక ఆవిష్కరణ

**శామీర్‌పేట, మే 4 :** శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత స్వయంబు శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం,కే శవరంగుట్ట, గ్రా కేశవరంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు, మొక్కుసేవలు(జాతర), రథోత్సవం, బ్రహ్మోత్సవా సందర్భంగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి నందగిరి ఉపేందర్, మేడ్చల్ మల్కాజిగిరి



జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, తప్పెట్ల రాములు గౌడ్, మల్లేష్ యాదవ్, కొమరయ్యా యాదవ్, రాజు యాదవ్, రాంరెడ్డి, శ్రీరాములు గౌడ్, ప్రవీణ్ కుమార స్వామి, రామస్వామి పాల్గొని పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం తాను మాట్లాడుతూ.. ఈ కార్యక్రమనికి అందరూ ఆహ్వానితులు అన్నిగ్రామాల భక్తులు వచ్చి ఎన్నో మహిమలు కలిగిన స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని అన్నారు.

# భువనగిరిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 20 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న స్నేహితులు
- ఆప్యాయంగా ఒకరికొకరు ఆత్మీయ పులకరింపు
- ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపిన విద్యార్థులు


20 ఏళ్ల అనంతరం కలుసుకున్న విద్యార్థులు

**భువనగిరి:** భువనగిరి, పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో 2003-2004 బ్యాచ్‌లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపకులు నాగయ్య, బీఎన్ రెడ్డిలు మాట్లాడుతూ.. గురువుల మాటలు విని ఆ రోజు చక్కగా చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిర పడి హాయిగా బ్రతుకుతు మరో 10మందికి జీవనోపాధి కల్పిస్తుండడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఆనాడు విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పట్ల కూడ అవగాహన కల్పించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని చెప్పడం జరిగిందని తెలిపారు. నేడు మా విద్యార్థులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ అందరి మా నాన్నలు పొందుతున్నారని నేడు మా విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఎండి అబ్దుల్ అలీం మాట్లాడుతూ.. మేము పాఠశాలలో చదువుకున్న రోజుల్లో మా ఉపాధ్యాయులు చదువుతో పాటు మమ్మల్ని దండించి సరైన మార్గంలో నడిపారని పేర్కొన్నారు. ఆ నాడు మా గురువుల మాటలు వినకపోతే ప్రస్తుత సమాజంలో మా పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయ్యేదని అన్నారు. ఏదేమైనా ఆ నాటి గురువులు మాకు విద్య బుద్దులు నేర్పించి సరైన మార్గంలో నడిపించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటి విద్యార్థులు గురువులు ఒక్క మాట అనగానే తల్లిదండ్రులకు చెప్పడం, ఎదురు తిరగడం పోలీస్ కంప్లెయింట్ ఇవ్వడం వంటివి చేస్తూ తమ జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. అలా కాకుండా గురువుల మాటలు విని తమ చదువు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటయ్య, ప్రసాద్ వెంకట్ రెడ్డి, పూర్వ విద్యార్థులు శేషు, కృష్ణ, వెంకటేష్, పూర్ణ చందర్, ప్రదీప్, విజయ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి : ఆర్డీవో



కొనుగోలు పరిశీలిస్తున్న దృశ్యం

**తుర్కపల్లి :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం పెద్దతండ, తిరుమలపూర్ గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు కుండల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, వారు ఉండటానికి కమ్మలతో షెడ్డు కానీ, టెంటు గాని వేసి నీడను కల్పించాలని అన్నారు. సెంటర్లలో వచ్చిన ధాన్యాన్ని ఆరబోసి ఆరిన తర్వాత తేమశాతం పరిశీలించి అట్టి ధాన్యాన్ని కాంటావేసి టాబ్లెట్ చేసి ధాన్యాన్ని లారీలో మిల్లులకు తరలించి త్వరగా ధాన్యం అప్లోడ్ కాగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. రెండు సెంటర్లలో లారీలు రావడం లేదని రైతులు చెప్పగానే లారీ కాంట్రాక్టర్లతో అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడి రెండు సెంటర్లకు లారీలను తప్పనిసరిగా పంపించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## నేటి నుండి "రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు"

**చౌటుప్పల్ :** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం ఈ నెల 5 నుండి జూన్ 13 వరకు చౌటుప్పల్, భూధాన్ పోచంపల్లి, నారాయణపూర్ మండలాలలోని 42 గ్రామాల్లో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ సహాయంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రైతువేదికలలో గాని లేదా గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాని ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికమోతాదులో యూరియా ఎరువును వాడకుండుట, సాగునీరు సద్వినియోగం, సిఫారసుమేరకు రసాయనాలు వాడటం, పంటల వైవిధ్యం, చెట్లను నాటి పర్యావరణం కాపాడుట ,రశీదులను భద్రపరుచుకొనుట తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణానికి ఆలేరు ఎమ్మెల్యేకు ఆహ్వానించిన గ్రామస్తులు


ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**తుర్కపల్లి మండలం:** తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామస్తులు ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులకు అందజేశారు. ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10న సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి దిగువ సన్నిధిలో గణపతి పూజ, స్వస్తి వాచనం, పుణ్యావాచనం, అఖండ దీప స్థాపన, అంకురారోపణం, 11న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా మూలవిరాట్‌కు అభిషేకం ధ్వజస్తంభ పూజ, శ్రీ లక్ష్మీనరసింహస్వామికి క్షేత్ర పాలకుడైన శ్రీ సువర్చల సహిత ఆంజనేయ స్వామికి సింధూర అలంకరణ, ఆకు పూజ, పతక ఆవిష్కరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, స్వామివారి దిగువ సన్నిధిలో హవాయిత దేవతా పూజలు సుదర్శన శతక పారాయణం, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, నవగ్రహ హోమం, విశ్వకళ్యాణమే జయంగా మహా సుదర్శన హోమం, పూర్ణాహుతి, కలశుద్వాసన, సంప్రోక్షణం, తీర్థ ప్రసాద వితరణ, స్వామివారి ఉత్సవ మూర్తులకు 108 కళాశాలతో అభిషేకం, శ్రీ సూక్తా పురుష సూక్త సహిత అభిషేకం, మంగళ స్నానం, విష్ణు సహస్రనామ పారాయణం, హారతి, మంత్రపుష్పం, 12న విశాఖ నక్షత్ర యుత్త అభిజిత్ లగ్న పుష్కరాంశ ముహూర్తాన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కర్రె ఉపేందర్ గౌడ్, నారా నాగరాజు గౌడ్, కర్రే కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**సంస్థాన్ నారాయణపూర్ :** తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు భోగ వైష్ణవి, సిలువేరు తపస్య, అలిసేరు ఉజ్వల, పొట్ట ప్రేమ్ భార్గవ్, గొల్లూరి శివ సాయి పాల్గొన్నారు.

## పెళ్లిళ్లకు పోవాలంటేనే భయమేస్తుంది..!

- ముహుర్త సమయాన్ని దాటి రెండు మూడు గంటలు ఆలస్యం



**శామీర్‌పేట :** పెళ్లిళ్లకు పోవాలంటేనే భయమేస్తుంది.. ! ముహుర్త సమయాన్ని దాటి రెండు మూడు గంటలు ఆలస్యంగా పెళ్లిళ్ల చేస్తున్నారు! వచ్చిన అతిథులు సహనం కోల్పోతున్నారు! వచ్చిన అతిథులకు వేరే పనులు ఉండవా? అక్షింతలు వెయ్యకముందే భోజనం చేసి సగం మంది వెళ్లి పోతున్నారు! ఆ ఫోటో షూట్ ఏంది? ఆ ఫోటో షూట్ కే గంట రెండు గంటలు టైం వేస్ట్ చేస్తున్నారు ఫోటోగ్రాఫర్లు ఆ గ్రాండ్ వెల్కమ్ ముందు అందరు డ్యాన్స్ చేస్తు ఒక గంట సమయం వృధా చేసుడు ఏంది? ఆ గ్రాండ్ వెల్కం ముందు డ్రై ఐస్, పూలకుండీలు, పటాకులప కాల్చడంతో ఏసీ ఫంక్షన్ హాల్‌లో దట్టంగా పొగ నిండి అతిథులకు ఇబ్బందిగా మారుతుంది! మీరు ఇవన్ని ఒక రోజు ముందుగా చేసుకొని అతిథులను మరో రోజు పిలవండి.!

అతిథులు సమయానికి వస్తారు అక్షింతలు వేసి నవదంపతులను ఆశీర్వదించి భోజనాలు చేసి వెళ్తారు..! లేదా ముహుర్తం టైం కంటే ముందు ఒక మూడు నాలుగు గంటల ముందు కళ్యాణ వేదికకు చేరుకుని మీ హంగులు ఆర్భాటాలు పూర్తి చేసుకొని, ముహుర్తానికి లగ్గం చేయించి అతిథులచే అక్షింతలు వేయించి భోజనాలు చేయించండి!

## ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- గంగను భూవికి తెచ్చిన మహనీయుడు
- సాధించాలనే పట్టుదలకు స్ఫూర్తి
- సగర కుల సంఘ మండల అధ్యక్షుడు నాగేల్లి మురళి


నివాళులర్పిస్తున్న సగర కుల సంఘం సభ్యులు


**ఇనుగుర్తి :** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం రోజున శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు సగర కుల సంఘం అధ్యక్షుడు నాగెల్లి మురళి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి సగర కుల సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సగర కుల సంఘం మండల అధ్యక్షుడు నాగెల్లి మురళి మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సు కోసం కఠోరమైన దీక్షతో దివి నుంచి భూమికి గంగను రప్పించిన శ్రీ భగీరథ మహర్షిని త్యాగం, దృఢ నిశ్చయం, మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేసాయి. ఆయన స్ఫూర్తితోనే సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. శ్రీ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ఉత్సాహంగా నిర్వహించడం మన సంస్కృతిపై గౌరవానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకుడు చీన్య తండ గ్రామ సర్పంచ్ జాటోత్ అరుణ-హరిశ్చంద్, బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న, వద్దిరాజు శ్రీను, సగర కుల సంఘం ఉపాధ్యక్షుడు దుంపల రాజేందర్, కార్యదర్శి ఎంజాల కుమారస్వామి, సభ్యుడు దుంపల రాజయ్య, దుంపల సాంబయ్య, పంపాలా సందీప్, ఉప్పలయ్య, నాగెల్లి మోహన్, దుంపల నాగరాజు, నాగేల్లి సందీప్, పేశెట్టి రాజశేఖర్, దుంపల రోహిత్, బైసా ఉపేందర్, మహేష్, సోమ శంకరయ్య, యాదగిరి, మధు, ఎండి ఖాన్, శ్రీరామ్ చందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దాదా సాహెబ్ ఫాల్కె అవార్డు అందుకున్న చిరందాసు ధనుంజయ్య


అవార్డు అందుకుంటున్న చిరందాసు ధనుంజయ్య

**చౌటుప్పల్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై నిర్మించిన లఘు చిత్రంకు దాదా సాహెబ్ ఫాల్కె అవార్డు లభించింది. ఈనెల 3న దేశ రాజధాని ఢిల్లీలోని మినీ బాక్సాఫీస్ వారి ఆధ్వర్యంలో 25వ దాదా సాహెబ్ ఫాల్కె అవార్డు ఫెస్టివల్ సందర్భంగా లఘు చిత్రంకు బెస్ట్ డైరెక్టర్ అవార్డు బడుగు విజయ్‌కుమార్, బెస్ట్ సోషల్ అవెరెన్స్ నిర్మాతగా చిరందాసు ధనుంజయ్య ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి శు భాకాంక్షలు తెలిపారు.

## మృతుడు కుటుంబానికి పరామర్శ





**నర్సింహులపేట :** మండల కేంద్రానికి చెందిన కాల్సాని సుధాకర్ రెడ్డి మృతిచెందాగా విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పోలేపల్లి బక్కిరెడ్డి కి ఇటీవల కాలంలో నడుముకు ఆపరేషన్ జరగగా వారిని కూడా తమ నివాసం నందు పరామర్శించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ కాల్సాని వెంకటరెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్, సీనియర్ నాయకుడు అల్వాల శ్రీనివాస్, పోలేపల్లి నారాయణరెడ్డి, కడుదుల కృష్ణ, రేఖ అనిల్ యాదవ్, మున్వర్, మధు, సుంకరి నరేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలె నటికి సన్మానం



**హైదరాబాద్ :** హైదరాబాద్ నాంపల్లి ఎన్ టి ఆర్ ఆడిటరియం లో సురవరం ప్రతాప్ రెడ్డి ( పొట్టి శ్రీరాములు )యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఆంటోనీ రాజు దర్శకత్వంలో జ్యోతిరావు పూలే నాటక ప్రదర్శనలో సావిత్రిబాయి పూలే నటిగా చీకూరి లీలావతి విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలుకీ సన్మానం సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు బోయ గోపి, సీఈవో శివ పార్వతి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మప్రియ, ప్రొఫెసర్ హరిచంద్ర ( బాహుబలి సినిమాలో నటుడు ), ప్రొఫెసర్ మల్లారెడ్డి గోపాలకృష్ణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ కళ్యాణి, భాష, శివ, వేణు, హర్షద్, సుజీత్ రెడ్డి, నిహాల్, సాయి, వెంకట్, శ్రీకర్, శ్రీకాంత్, వెంకట్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

- సయ్యద్ రన్ మియా



**మఠంపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో మేడే వారోత్సవాల సందర్భంగా ఆదివారం సిఐటియు జెండా కోళ్ల.గురువారెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ .రనీమియా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కేంద్రం 4 లేబర్ కోడులను ప్రవేశపెట్టిందని తద్వారా కార్మికులకు నష్టం చేకూర్తోందని మేడే స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు భూక్యా సైదా,నరసింహారెడ్డి, ఆకారపుబిచ్చాలు ,దేవదానం, హమీద్,సువార్త, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పీఏసీఎస్ చైర్మన్



**చౌటుప్పల్ :** పీఏసీఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చౌటుప్పల్, డి నాగారం ధాన్యం కోనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. అయా కొనుగోలు కేంద్రాల రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కాంటా వేసిన బస్తాలను కెటాయించిన రైస్ మిల్లులకు వెంటనే పంపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వై రమేష్, సెంటర్ ఇన్‌చార్జిలు బి అనిల్, ఎం మహేష్, రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- ఆడి పాడి సరదాగా గడిపిన స్నేహితులు



**సూర్యాపేట రూరల్:** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు పిల్లలమర్రి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 2005-06 పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను ఒకరినొకరు అడిగి తెలుసుకుంటూ పొద్దంతా ఆనందంగా గడిపారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువాలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి యేడాది పూర్వ విద్యార్థులంతా కలసుకోవాలని మంచి చెడులు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు మల్లయ్య, సంజీవయ్య, రఘు, జమాల్, ఆనంద్, ఖాన్, జగన్, సురేందర్రెడ్డి, బీవిఆర్, సుదర్శన్, పూర్వ విద్యార్థల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కే,నాగరాజు, ఆనంద్, రమేష్, మున్నా, ఎల్. నాగరాజులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ది చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷–ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ–వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

## కులగణన కోసం భగీరథ ప్రయత్నం జరగాలి



గతమెంతో ఘనం... షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసులం, భగీరథుడి వంశస్థులం. వర్తమానం అగమ్యగోచరం... ఉనికి లేని ఉప్పరులుగా ఉప్పు తయారీదారులుగా,నిర్మాణ రంగ కార్మికులుగా బతుకు బండిని లాగడం, భవిష్యత్తు ప్రశ్నార్థకం... గుంపు లు కట్టుకొని భవన నిర్మాణ పనుల కోసం ఎన్నో ప్రాంతాలకు వలస వెళుతూ సంచార జీవనం సాగించే వారిని బి సి రిజర్వేషన్ లలో దాదాపు అగ్ర కులాల సరసన చేర్చి పాలకులు అన్యాయం చేయడం.మొత్తంగా నాటి నుండి నేటి వరకు సగరుల జీవన ప్రయాణం సముద్రంలో అలల మాదిరిగా ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న తీరుగా సాగుతోంది.యావత్ సగర జాతి కులగురువైన భగీరథుడి జయంతి సందర్భంగా ఆయన చరిత్రను ఒకసారి పరిశీలించి చూస్తే... పురాణాల ఆదారంగా సగర చక్రవర్తి హరిశ్చంద్ర వంశంలో ఎనిమిదోతరం వాడు. సగరుడికి పుట్టినవాడు అసమంజసుడు,అతని వారసుడు అంశు మంతుడు, ఆయన కుమారుడు దిలీపుడు, దిలీపుడి కుమారుడే భగీరథుడు.ప్రతి ఏటా వైశాఖ శుద్ధ సప్తమి రోజు ఆయన జయంతిని యావత్ భారతావని జరుపుకుంటుంది. అయితే సగరుడు అయోధ్యనగరానికి రాజుగా కొనసాగుతూ సమస్థ రాజ్యాలను జయించి చక్రవర్తి అయ్యాడు. ప్రజల సంక్షేమం కోసం వశిష్ట మహాముని అజ్ఞానుసారం అశ్వమేథ యాగానికి సంకల్పించి యాగాశ్వం వెంట తన సంతానమైన అరవైవేల కుమారులను పంపుతాడు. అయితే ఇంద్రుడు ఈ అశ్వాన్ని తస్కరించి పాతాళలోకంలో తపస్సు చేస్తున్న కపిల మహర్షి చెంత దానిని కట్టివేయగా వెతుకుతూ వెళ్లిన సగర కుమారులు సమస్త భూ మండలాన్ని గాలించే సమయంలో భూమిని ఏడుపాయలుగా తవ్వినట్లు చరిత్ర చెబుతోంది. చివరికి పాతాళంలో కపిల మహర్షి చెంత ఉన్న అశ్వాన్ని చూసి కావాలనే తమ అశ్వాన్ని కట్టి పడేశాడనుకొని అతనితో వాదనకు దిగి చివరికి అతని శాపానికి లోనై భస్మీపటలం గావించబడుతారు. అనంతరం అంశు మంతుడు, భగీరథుడి తండ్రి అయిన దిలీపుడు ఆ అరవై వేల సగరుల జాడ కోసం ప్రయత్నించి విఫలమవుతారు. అయితే తమ ముత్తాతలు భస్మం కాబడ్డ విషయాన్ని తెలుసుకున్న భగీరధుడే వారి కోసం కైలాస గంగను సాదించడానికి హిమవత్ పర్వతాలలో ఉన్న గోకరమునకు చేరి ఏకాగ్రతతో ఏకపాదంపై ఆరువేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసినట్లు చరిత్ర చెపుతోంది. దీంతో శివుడు ప్రత్యక్షమై గంగను భూమిపైకి పంపడానికి అనుమతినిచ్చి తన జఠాజూఠంలో గంగను నింపుకుని కొంచెం కొంచెంగా దార వదులగా బింధు సరోవరం నుండి సగర పుత్రులు తవ్విన ఏడు పాయలలో గంగ ప్రవహించినది. మాలిని, పావని, నలిని అనే మూడు పాయలు తూర్పు ముఖంగా సంకిక్షువు, సీత, సింధు అనే మూడు పాయలు పడమటి వైపు ప్రవహించగా గంగా మాత్రం భగీరథున్ని అనుకరించి ప్రవహించింది. తన ముత్తాతల భస్మీపటలంపై పారిన గంగతో వారు విముక్తి పొందినట్లు చరిత్ర చెపుతోంది. అకుంఠిత దీక్షతో నాడు గంగను తెచ్చి చరిత్రలో నిలిచిన భగీరథుడి అనంతరం అతని వారసులుగా కకుక్షడు, రఘువు ,ప్రవృద్ధుడు, శంఖనుడు, సుదర్శనుడు, శీగ్రవర్ణుడు, యయాతి, నాభాగుడు, అజమహారాజు, ఆయన కుమారుడే దశరథ మహారాజు, అతని కుమారులే శ్రీరామ లక్ష్మణ భరత శత్రుజ్ఞులు. ఇలా రఘు వంశస్తులైన సగరులు గతంలో రాజులు చక్రవర్తులు అనేది చరిత్ర చెబుతున్నా కఠోర వాస్తవం. ఇది గతం. ఇక వర్తమానం విషయానికి వస్తే నాడు దివి నుండి భువికి గంగను తెచ్చిన భగీరథుడు వంశస్తులు కలియుగం లో ఆ సముద్రుడు ని నమ్ముకొని ఉప్పు తయారీదారులుగా జీవనం సాగించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికి సాల్ట్ మేకర్స్ అసోసియేషన్ సభ్యులుగా సగరులే ఉండటం గమనించ దగ్గ విషయం. తెలుగు ప్రజల విషయానికి ప్రధానంగా తెలంగాణ ప్రాంతానికి వచ్చేసరికి ఇక్కడ సగరులు నిర్మాణ రంగాన్ని కులవృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు. బొంబాయి బొగ్గు బాయి, భిలాయి ఛత్తీస్ ఘడ్ ఇలా ఒక్కటేంటి అనేక ప్రాంతాల్లో నిర్మాణరంగ పనులకోసం గుంపులు కట్టుకొని వలస వెళ్లిన ఉదంతాలు ఎన్నో ఎన్నెన్నో. చెరువులు తవ్వటం,కాలువలు తవ్వటం ఇలా ఒక్కటేంటి కష్టాన్ని నమ్ముకొని మట్టి జీవులుగా బతుకు బండిని లాగుతున్న సగరులు పాలకుల దృష్టి లో మాత్రం బడా కాంట్రాక్టర్ లుగా గుర్తించబడ్డారు కాబోలు బి సి రిజర్వేషన్ లలో దాదాపు ఉన్నత కులాల సరసన బి సి డి గా గుర్తించబడ్డారు. మురళీధరన్, అనంతరామన్ లాంటి అనేక కమిషన్లు సగరుల జీవనస్థితిగతులను వారి ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి వీరిని బీసీ ఏ లో చేర్చాలని సిఫారసు చేసిన ఇప్పటివరకు అది కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వం భగీరథుడిని గంగను భూమ్మీదికి తీసుకొచ్చాడని గుర్తించి ఇంటింటికి తాగు నీరు అందించే రక్షిత నీటి పథకానికి భగీరధుడి పేరు పెట్టడం పట్ల యావత్ సగర జాతి సంతోషించింది. దాంతోపాటు జీవో నెంబర్ 29 ని తీసుకొచ్చి భవన నిర్మాణ పనుల్లో ధరావతు లేకుండా కొంత శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం, ఆత్మగౌరవ భవనాల పేరిట కోకాపేటలో సగరులకు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడం అభినందనీయం. ఇక భవిష్యత్తు విషయానికి వస్తే రాష్ట్రంలో దాదాపు 7 లక్షల పైగా సగర జనాభా ఉన్నప్పటికీ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగుదల లేక సమాజంలో గుర్తింపు లేని కులంగా కొనసాగుతున్నారు. పాలకు లు ఎలాగూ కులగనన చేయడం లేదని భావించి మూడేళ్ల క్రితమే తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో సగర జనాభా గుర్తించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కానీ తదనంతరం ప్రస్తుత ప్రభుత్వం కులగనన చేసినప్పటికీ అది పారదర్శకంగా జరగలేదని భావిస్తున్న ప్రస్తుత తరుణంలో భగీరథ జయంతి ఉత్సవాలు జరుగుతున్న ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఒక కీలక ప్రకటన రావడం కొంత ఉపశమనాన్ని కలిగించే విషయం. జనగణన తో పాటు కులగణన సైతం చేస్తామని కేంద్రం తాజాగా ప్రకటించిన నేపథ్యంలో కేవలం లెక్కించడమే కాకుండా వారి జీవన, ఆర్థిక స్థితిగతులను కూడా పరిగణలోకి తీసుకంటే తగిన న్యాయం చేయడానికి వీలవుతుంది. ఎవరెంతో వారికంత అనే విషయాన్ని సైతం దృష్టిలో పెట్టుకొని చట్ట ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్లయితే తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ఉన్న 132 బీసీ కులాలకు ఎంతో కొంత న్యాయం జరిగే అవకాశాలు లేకపోలేదు. చీకట్లో చిరు దీపంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం ఫలించాలని, బీసీల్లో ఉన్న చిన్న కులాలకు న్యాయం జరగాలంటే దశాబ్దాల కాలం పాటు సమయం తీసుకోకుండా శీఘ్రగతిన కుల గణనను చేపట్టి పూర్తి చేయాలని భగీరథ జయంతి సందర్భంగా యావత్ సగర జాతి సైతం కోరుకుంటుంది. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన జలధారను తేవడంలో కృతకృత్యుడైన భగీరథుడి పట్టుదల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాంటి భగీరథుడిని ఆదర్శంగా తీసుకొని కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన పనిని వెంటనే పూర్తిచేయాలని బీసీ సమాజం మొత్తం కోరుకుంటుంది. అలాంటి భగీరథుడి జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలతో పాటు నెల 4 వ తేదీన ఆదివారం హైదరాబాద్ కేంద్రంగా రవీంద్ర భారతి లో ఘనంగా జరగనున్నాయి.




ఆస్కాని మారుతి సాగర్
చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సగర భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్, 9010756666
( భగీరథ జయంతి)

## తమిళంలో వైద్య విద్యాకోర్సులు

చెన్నై : త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సడయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు– తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు– మంత్రి వివరించారు. ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు– మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమ న్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు– చేసేందుకు అనుమతి కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు. అయినప్పటికీ మెడికోల సంక్షేమార్థం తాత్కాలిక ప్రిన్సిపాల్‌ను నియమించినట్లు తెలిపారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ నిర్వహణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ అయిన వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రి కేఎన్ నెహ్రూ చర్యలు చేపట్టారన్నారు.

## కోపాన్ని అదుపులో పెట్టుకోవాలి !

తిరుమల : కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన చేయాలి. అలా చేస్తే శరీరం అదుపులోకి వస్తుంది. కోపం జయిస్తే ఇంద్రియాలను జయించవచ్చు. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే..ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.



## ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనం పెంపు



**ధర్మపురి, మే 4, (ది క్రైమ్ □□□□□□□□□□** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిదేవస్థానంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్కాంట్రాక్ట్ సిబ్బందికివేతనం పెంచుతూ రాష్ట్రదేవదాయ శాఖ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్ని సంవత్సరాలుగాపెండింగ్లో ఉన్న వేతనములను ధర్మపురి శాసనసభ్యులు అండ్ ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్
కుమార్ కృషితో వేతనములు హెచ్చింపు చేయుటకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ వేతనముల హెచ్చింపు ఉత్తర్వులు ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి వేతనములు హెచ్చింపు ఉత్తర్వులను అందజేయుట జరిగినదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు దేవస్థానం సూపరిండెంట్ కిరణ్ మరియు సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా లసెట్టి మహేష్



**ధర్మపురి, మే 4, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ టాక్టర్ యూనియన్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించగాఈఎన్నికలలో అధ్యక్షునిగా లశెట్టి మహేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సంపంగి రవి, కోశాధికారిగా అయ్యోరి లక్ష్మీ నరసయ్యలు ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తనను అధ్యక్షుడు గా ఎన్నుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### అక్రమంగా ఉంటున్న పాకిస్తానీయులపై

## కార్డన్ సెర్చ్ చేపట్టాలి

**- వెళ్ళిపోకుంటే తన్ని తరిమేస్తాం**

**- పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు**



**పెద్దపల్లి ప్రతినిధి, మే 4, (ది క్రైమ్ న్యూస్):** దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకుజిల్లాకేంద్రంలోని కమాన్ చౌరాస్తా వద్ద పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాములో ముస్లీం ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్ జాతీయులకు వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 27నుండి ఈ నిబంధన అమల్లోకి వచ్చిందన్న వారు పర్యాటక, వ్యాపార, ఇతర అన్నిరకాల వీసాలు కలిగిన వారు వెళ్లిపోవాలని సూచించారు. దేశంలో పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, అనధికారికంగా ఉన్న వారిని కార్డన్ సెర్చ్ చేపట్టి, అక్రంగా ఉంటున్న వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పోలీసులను కోరారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజాం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధుకర్, అంజి, శివసాయి, సురేందర్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు.





**జమ్మికుంట మే 4, (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో మాదాసు మొగిలి పుష్పలీల తనయుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, మాల విద్యార్థి విభాగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ , మాదాసు రాహుల్ కార్తిక వివాహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఈటల రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కొడుకు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తక్కలపల్లి రాజేశ్వరరావు, దేశిని కోటి, సుంకరి రమేష్ మందల భాస్కర్, దామల్ల సారయ్య , నాగం కుమార్ స్వామి తో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పథకం ఏదైనా... షరతులు వర్తిస్తాయి

◆ మొన్న రైతు రుణమాఫీ ◆ నిన్న రైతు భరోసా, 500 బోనస్ ◆ నేడు ఇందిరమ్మ ఇండ్లు

◆ అడ్డగోలు షరతులతో అయోమయంలో ఆశావహులు ◆ షరతులతో అర్హత కోల్పోతున్న వాళ్లు ఎందరో?

◆ ఆరు పథకాల అమలులో అడ్డగోలు షరతులు విధిస్తూ అందని ద్రాక్ష లాగా మారిన ఇందిరమ్మ ఇండ్లపై ది క్రైమ్ న్యూస్ ప్రత్యేక కథనం మీకోసం...

**( ది ) బ్యూరో :** సాధ్యమైనంత మంది రైతులను పథకాలకు అనర్హులుగా ప్రకటించడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం సాగుతున్నట్టు కనబడుతుంది అనడంలో సందేహం లేదు. ప్రతి పథకానికి కూడా షరతులు విధిస్తూ ఎందరో ఆశావహులను పథకాలకు దూరం చేస్తూ ఉసురు పోసుకుంటున్నది. ఎన్నికలకు ముందు చెప్పిన మాటలకు ఇప్పుడు నడుస్తున్న చరిత్రకు ఏమాత్రం పొంతన లేకున్నది. పేదల సంక్షేమమే మా ధ్యేయం అంటూ పేదలను దూరం కొట్టడమే లక్ష్యంగా షరతులు పెడుతున్నారు అంటూ సొంత పార్టీ నేతలే విసుక్కుంటున్నారు. ఆరు గ్యారెంటీల కార్డును మా కార్యకర్తలు మీ ఇంటికి తెచ్చి ఇస్తారు... దాన్ని జాగ్రత్తగా దాచి పెట్టుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ అందరికీ ఆ పథకాలు అందేలాగా చేసే బాధ్యత మాది అంటూ ఎన్నికలకు ముందు చెప్పిన ప్రతి పథకానికి కూడా ఇప్పుడు ప్రభుత్వం అడ్డగోలు షరతులు విధించడంతో ఆశావాహులందరూ అయోమయంలో పడుతున్నారు. తొందరగా బ్యాంకులకు ఉరికి రెండు లక్షలు తెచ్చుకోండి డిసెంబర్ 9న నేను రాగానే అవన్నీ మాఫీ చేస్తా... అంత గొప్పలు చెప్పిన రైతు రుణమాఫీ పథకం సగం మంది రైతులను కూడా తృప్తి పరచలేకపోయింది. కుటుంబం ప్రాతిపదికన అనే షరతుతో అనేక మంది రైతులకు మొండి చేయి చూపింది ఈ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన తర్వాత విధించిన ఈ అడ్డగోలు షరతులతో రెండు లక్షలకు పైన రుణం ఉన్న రైతులే కాక లక్ష లోపు ఉన్న రైతులకు కూడా ఖాళీ చేయి చూపింది. ఈ పథకాన్ని అలా ఉంచితే... రైతులను ఆశల పల్లకిలో ఆకాశానికి ఎత్తి తిరిగి నేలకు విసిరి




కొట్టిన మరో పథకం పేరు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అలాగే ధాన్యానికి 500 బోనస్. గత ప్రభుత్వంలో రైతు బంధు పేరుతో ఇచ్చిన పదివేల పెట్టుబడి సాయాన్ని విమర్శిస్తూ... రెండు పంటలకే ఇస్తున్నరు ఈ సన్నాసులు మూడో పంటకు ఎందుకు ఇవ్వరు? అనగానే రైతులందరూ సంకలు కొట్టుకుని సంబరపడ్డరు. 10000 ను బిచ్చంతో పోల్చిన ప్రభుత్వ పెద్దలు కేవలం రెండు వేల రూపాయలు పెంచి అది కూడా ఇవ్వలేక చతికిల పడ్డారు. ఈ పథకానికి కూడా అడ్డగోలు షరతులు పెట్టడంతో నాలుగెకరాలకు పైనున్న రైతులకు కూడా నేటి వరకు సాయం అందక ఎదురుచూస్తున్నారు. ఎంతైనా ధాన్యం పండించుకోండ్రి క్వింటాలకు 500 బోనస్ ఇచ్చే బాధ్యత మాది అని చెప్పి... క్యాబినెట్ నిర్ణయాలు మంత్రుల సూచనలు అంటూ మాయమాటలతో దాన్ని కేవలం సన్నధాన్యానికి మాత్రమే పరిమితం చేసి రైతుల గొంతులో వడ్ల గింజలు పోశారు. ఈ అంశాన్ని కూడా కాసేపు పక్కకు పెట్టేస్తే.. పేద ప్రజలను ఉర్రుతలూగించి ఆశల పల్లకిలో ఆకాశానికి ఎత్తిన మరో పథకం పేరు ఇందిరమ్మ ఇండ్లు. ఇప్పుడు ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కూడా అడ్డగోలు షరతులు విధించడంతో ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న సగం మందిని అధికారులు అనర్హులుగా ప్రకటించడం జరిగింది. మీ స్థలంలో మీ ఇష్టం వచ్చినట్టు ఇల్లు కట్టుకోండ్రి... ఐదు లక్షలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటది అని చెప్పిన హామీ ఇండ్ల పునాదుల్లోనే సమాధి అయింది. దారిద్రియ రేఖ పేరుతో కొంతమందిని.. 600 చదరపు అడుగులు దాటకూడదు అని కొంతమందిని... జియో టాగింగ్ పేరిట మరో కొంతమంది ని ఇలాంటివే కాక నిబంధనలకు మించి ఒక్క అడుగు పెరిగిన కూడా బిల్లులు రావు అంటూ ఇంకా అనేక తలతిక్క షరతులు విధించడంతో ఎంతోమంది పేదలు ఈ పథకానికి దూరం అవుతున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లను వజ్రాయుధం లాగా ఉపయోగించుకున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు అందకపోవడంతో డిఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత కాంగ్రెస్కు బాగా అనుకూలించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలా ప్రతి పథకానికి అనేక షరతులు విధించడంతో... విసిగి వేసారి తిరిగి అదే ఆయుధాన్ని పేద ప్రజలు ప్రభుత్వ కుత్తుక మీద పెట్టడానికి సిద్ధ మౌతున్నారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నిబంధనలు షరతులు ఇలాగే కొనసాగితే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గట్టి మూల్యమే చెల్లించుకుంటుందని చెబుతున్నారు.

## రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం...

### - రైతులకు అండగా రైతు స్వరాజ్య వేదిక...

**జమ్మికుంట మే 4 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన చెందిన బొరాల రాజేందర్ కౌలు రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే భూమిని కౌలు తీసుకొని పత్తి సాగు చేసినాడు. పంట దిగుబడి రాకపోవడం వలన 10 లక్షల వరకు అప్పులు అయినాయి. తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇతనికి ఇద్దరు పిల్లలు, కూతురు, కొడుకు ఉన్నారు. ఆరె కులం, అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక తరఫున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/-లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగింది. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య గార్లు సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య , ఇంజం చైతన్య, వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/-లు, నష్టపరిహారం



చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ, కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,ముక్క ఐలయ్య రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యా కుసుమానికి చేయూత



**తొర్రూరు, మే 4, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం గ్రామానికి చెందిన శీలం సాయి వికాస్ రామ్మూర్తి కుమారుడు పదవ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులు 558 మార్కులు సాధించినందుకు గాను వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ శాలువాతో సన్మానించి, అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహకారంతో శీలం సాయి వికాస్ కు 2,000/- రూపాయలు నగదును అందించి భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు చదివి ఊరుకు మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేస్తూ సాయి వికాస్ ను అభినందించడం జరిగింది. వెంకటాపురం సేవా ట్రస్టు ద్వారా దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాను అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తునికి విష్ణు, కొండ మురళి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా జోనల్ అవార్డు విజేత గా "కృష్ణవేణి"




**రామగిరి (ది క్రైమ్ న్యూస్)మే 04:** హైదరాబాద్ గచ్చిబౌలిలో గల లీ-మెరిడియన్ 5 స్టార్ హొటల్లో లీడ్ సంస్థ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోనల్ శిక్షా అవార్డ్స్ కార్యక్రమంలో దాదాపుగా 3000 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో స్థానిక రామగిరి మండలం, కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత నిలవడం గమనార్హం. ఇట్టి కార్యక్రమంలో లీడ్ సి.ఇ.ఓ సుమిత్ మెహతా, అకాడమిక్ హెడ్ దీపక్ హరిహరన్ వారి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు అవార్డులు అందుకున్నారు. ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత గా నిలిచిన కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ని , ఇందుకు కృషి చేసిన కో-ఆర్డినేటర్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్ , పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి , గౌరవ అధ్యక్షులు అంజారెడ్డి , సమ్మారావు , ట్రస్మా రామగుండం సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముత్తారం.మే.04.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ సుమారు 35 మందికి పైగా స్నేహితులంతా పాఠశాలకు చేరుకొని వారి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను, పాత జ్ఞాపకాలను పంచుకొని రోజంతా గురువులతో ఆనందంగా గడిపారు. అనంతరం గురువులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీధర్ చారి, రాజేందర్, సురేష్, శ్రీనివాస్, వెంకటపతి, నరేందర్, రాజు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## గార్డియన్స్ స్కూల్లో అడ్మిషన్ లు ప్రారంభం

**- పేద మధ్యతరగతి పిల్లలకు 50% ఫీజు రాయితీ తో విద్యాబోధన - ప్రైవేటు ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందించడమే సాహితీ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం.**

**- తల్లిదండ్రులు హంగులు ఆర్భాటాలు చూసి మోసపోకండి.**

**జమ్మికుంట ఏప్రిల్ 4 (ది క్రైమ్ న్యూస్):** ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో... జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..

# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..




ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో, ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి “వ్యాలిడేట్” ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి “ఎస్”పై క్లిక్ చేయండి. ఆ తర్వాత “ఆన్‌లైన్ సర్వీసెస్” లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..



పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..







ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.

## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



# వ్యాపారం

## పర్యాటకులకు శుభవార్త..

### ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థానించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# విశ్వజ



## చుండ్రు సమస్య వేధిస్తోందా? ఇలా ట్రై చేయండి!

### చుండ్రు వదలాలంటే... హెయిర్ కేర్

వేసవిలో చెమట ఎక్కువగా ఉండటం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు సమస్యలు వేధిస్తాయి. చెమట, ధూళికారణంగా జుట్టుకి తొందరగా మురికిపడుతుంది. అందువల్ల తరచు తలస్నానం చేయాలి. అలా తలస్నానం చేయకపోవడం వల్ల అంతకుముందు చుండ్రు లేనివారికి చుండ్రు వచ్చే అవకాశం ఉంది. ముందే చుండ్రు ఉన్నవారిని ఆ సమస్య మరింతగా వేధిస్తుంది. చుండ్రు సమస్యను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి. రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్‌ల రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి. వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు. లి రెండు టేబుల్ స్పూన్‌ల ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి. టేబుల్ స్పూన్‌ల మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండి?ోయే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం. కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్‌ల నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేక?ోతే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

## నెయ్యిని తీసుకుంటే బోలెడన్ని లాభాలు!



మనం తినాలనిపించినప్పుడో లేదా ఘుమఘుమలాడే వేడివేడి పప్పులో నెయ్యి వేసుకుంటే ఆ రుచే వేరు. ఏడాది పొడవునా కొందరూ నెయ్యి వేసుకుని తింటుంటారు. అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం వేసవిలో కచ్చితంగా ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అసలు ఈ వేసవిలో దాహం దాహం అంటుంది వాతావరణం. అలాంటి ఈ టైంలో నెయ్యి వేసుకంటే అమ్మో దాహమే దాహంగా ఉంటుంది కదా మరీ ఇలా ఎలా చెబుతున్నారు? రీజన్ ఏంటీ తదితరల గురించి సవివరంగా చూద్దాం. శీతాకాలం లేదా వేసవికాలంలో నెయ్యిని తరుచుగా తీసుకుంటాం గానీ వేసవిలోనే దీన్ని ఎక్కువగా తీసకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే..? నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, సీలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి కణజాలాలకు పోషణనిస్తాయి. పైగా అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరం వేడిని తగ్గించడంలో నెయ్యికి మించిది మరోకటి లేదు. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం నెయ్యిని రోజువారి అల్పాహారంలో తీసుకోవడం మంచిది. ఈ ఆరోగ్యకరమై కొవ్వులు శరీరంలో పోషకాలను గ్రహించడానికి ముఖ్యమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. నెయ్యిలో మాయిశ్చరైజింగ్ గుణాలు శరీరాన్ని హైడ్రేటింగ్ ఉంచడంలో సహాయపడతాయి. నెయ్యి తీసుకోవడంలో శరీరం మృదువుగా ఉంలేలా లోపలి నుంచి పోషణ ఇస్తుంది. ముఖ్యంగా వేసవిలో శరీరం సులభంగా డీహైడ్రేట్ అయినప్పుడు నెయ్యి తీసుకోవడం వల్ల చర్మం తేమగా, మృదువుగా ఉంటుంది. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మనల్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. అంతేగాదు దీనిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్, స్వల్పకాలిక కొవ్వు ఆమ్లం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, శరీరం జీర్ణక్రియను మెరుగుపరచడానికి, పోషకాలను గ్రహించడంలో సహాయపడటానికి నెయ్యి ఉత్తమమైన ఆహారాలలో ఒకటిగా చెప్పవచ్చు. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడమే గాక మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఎందుకంటే..? నెయ్యి మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని శాంతపరిచే ప్రభావాన్ని అందిస్తుంది. నెయ్యి రుచిలో తీపి, చల్లని స్వభావం కలిగి ఉంటుంది. ఇది హాట్‌గా ఉండే వేసవి కాలంతో శరీరాన్ని చల్లగా ఉంచడంలో నెయ్యి ది బెస్ట్ అని చెప్పొచ్చు.

# వైట్‌హౌస్‌కు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసిన భారత సంతతి ఇంజనీర్! ఎవరీమె..?



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శరవేగంగా విస్తరిస్తోంది. అన్నిరంగాల్లో దీని హవానే నడుస్తుంది అన్నంతగా సరికొత్త టెక్నాలజీతో దూసుకుపోతుంది. అలాంటి టెక్నాలజీని అమెరికా శ్వేతసౌధానికి పరిచయం చేసింది మన భారత సంతి అమెరికన్ ఆరతి ప్రభాకర్. అక్కడ ఆమె కీలకమైన బాధ్యతలు చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా కూడా చరిత్ర సృష్టించింది. ఎవరీ ఆరతీ ప్రభాకర్? ఆమె నేపథ్యం ఏంటంటే..ఇంజనీర్ కమ్ సామాజిక కార్యకర్త అయిన ఆరతి ప్రభాకర్ భవిష్యత్తులో ఏఐ హవా గురించి వైట్‌హౌస్‌లో పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2022లో ఆరతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్ హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ(ఓఎస్‌టీపీ) డైరెక్టర్ అండ్ సైన్స్ అడ్వైజర్‌గానూ నియమించారు. దీంతో ఆరతి ఈ అత్యున్నత పదవిలో పనిచేస్తున్న తొలి భారతతి సంతతి అమెరికన్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె ఓఎస్‌టీపీ డైరెక్టర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వైట్‌హైస్‌లో అందించే సేవలు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నియంత్రణకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొంటారు. ఆమె అక్కడ ఏఐ అపార సామార్థ్యాన్ని గుర్తించడమే గాక దాని వల్ల ఎదురయ్యే నష్టాలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతుంది. ఆమె బైడెన్ పరిపాలనకు సంబంధించిన ఏఐ భద్రత, గోప్యత, వివక్షను పరిష్కరించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటుంది. నిజానికి ఆమె ఓవెల్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ని ఉపయోగించి ప్రెసిడెంట్ జో బైడెన్‌కి చాట్‌జిపిటి గురించి వివరించడంతోనే వెట్‌హౌస్‌లో దీని ప్రాముఖ్యత ఉందని గుర్తించారు బైడెన్. ఆ తర్వాత ఆరునెల్లలోనే అధ్యక్షుడు బైడెన్ ఏఐ భద్రత గోప్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించేలా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వు ఏఐ కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐలో అమెరికన్ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం తోపాటు వివక్ష నుంచి రక్షిస్తుంది. ఇక ఆరతి ఈ ఏఐ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో అమెరికా అధ్యక్షుడికి సమగ్ర వ్యూహాలు, సలహాలు అందిస్తుంది. ఆమె నేపథ్యం.. ఢిల్లీలో పుట్టిన ఆరతి.. మూడేళ్ల ప్రాయంలో ఉండగానే ఆమె కుటుంబం అమెరికాకు వెళ్లింది. టెక్సాస్‌లోని లుబ్బాక్‌లో పెరిగారు. ఆమె ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. ఆ తర్వాత అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో 1984లో కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళగా ఆరతి చరిత్ర సృష్టించింది. ఆమె డాక్టరల్ అధ్యయనాల తదనంతరం వాషింగ్టన్ డీసీలో కాంగ్రెస్ ఫెలోషిప్‌ను పూర్తి చేసింది.

## ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళస్నానం చేస్తున్నారా.. అయితే మీరు డేంజర్‌లో పడ్డట్టే



తెలుగు రాష్ట్రాలలో ఎండలు మండుతున్నాయి. ఉగ్ర భానుడి దెబ్బకు జనాలు విలవిలలాడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. చల్లదనం కోసం తెగ పరుగులు పెడుతున్నారు. కొందరైతే ఇళ్లలో ఏసీ రూముల నుంచి బయటకు కూడా రావడం లేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాలులు వేస్తున్నాయి. దీంతో అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళ స్నానం చేస్తున్నారా? వైద్యులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో మండుతున్న ఎండలలో బయట తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తే హాయిగా ఉంటుందని భావించి, చన్నీళ్ల స్నానం చేసేవారికి ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇప్పటికే ఎండలో తిరిగి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్లు తాగకూడదు అన్న విషయాన్ని మనం తెలుసుకున్నాం. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్, బెంగళూరు నుంచి రావాలంటే ఎలా ? ఎండలో తిరిగొచ్చి వెంటనే చల్లని నీళ్ళు తాగినా, స్నానం చేసినా మంచిది కాదు విపరీతమైన ఎండలో తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లు తాగితే రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుందని, మన శరీరం పైన దుష్ప్రభావాన్ని చూపిస్తుందని, ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉందని తెలుసుకున్నాం. ఇక ప్రస్తుతం మంచి ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే స్నానం చేయడం మంచిదేనా? అన్న విషయం గురించి తెలుసుకుంటున్నాం. బయట నుండి వచ్చిన వెంటనే కాసేపు ఆగాలి ఎందుకంటే విపరీతమైన ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చన్నీళ్ల స్నానం చేయడం గాని, చన్నీళ్లతో కాళ్లు కడుక్కోవడం కానీ ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. ఎప్పుడైనా ఎండలో బయట తిరిగి వచ్చిన తర్వాత శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. మళ్లీ శరీర ఉష్ణోగ్రతను గది ఉష్ణోగ్రత లోకి తీసుకు వచ్చిన తర్వాత మాత్రమే స్నానం చేయాలి. చన్నీళ్ళతో స్నానం చేస్తే డేంజర్ బాగా మండుటెండల్లో తిరిగివచ్చి, వచ్చి రావడంతోనే చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఒక్కోసారి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండుటెండల్లో తిరిగి వచ్చిన తర్వాత చన్నీళ్ళతో స్నానం చేయడం బ్రెయిన్ స్ట్రోక్ కు కూడా కారణం కావచ్చని చెబుతున్నారు. అంతేకాదు బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్ళతో కాళ్ళు కూడా కడుక్కోకూడదు. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని తదనుగుణంగా వడదెబ్బ తగలకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## ఆ వ్యాధులకు దివ్యౌషధం మామిడికాయ



మామిడి పండు అంటే పండ్లలో రారాజు. దాన్ని ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. దీని రుచికి సాటివచ్చే పండే ఉండదు. పచ్చి మామిడికాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఆరోగ్యానికి పచ్చి మామిడి ఎంతో మేలు చేస్తుంది. విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, ఫైబర్, పొటాషియం, కాపర్, సోడియం వంటి పోషకాలుంటాయి. అనేకరకాల వ్యాధులను ఇది దూరం చేస్తుంది. పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునకు కూడా చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కంటికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా అవుతాయి. కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమామిడిని ప్రతిరోజు తీసుకుంటుంటే ఎముకలకు సంబంధించిన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే వడదెబ్బ తగలదు. దీన్ని పచ్చడిగా చేసుకొని తినొచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. డీహైడ్రేట్ అవకుండా చేస్తుంది. పచ్చి మామిడికాయ పన్నా, చట్నీ, జామ, ఊరగాయ, యాలకులపొడి, జామ, మామిడి పప్పు, కూరగాయ చేసి కూడా తినొచ్చు. అధికంగా తీసుకోవడం వల్ల అపానవాయువు లేదా కడుపు తిమ్మిరి ఏర్పడుతుంది. దీన్ని గుర్తుంచుకొని మితంగా తీసుకోవాలి.

# అవగాహనే ప్రథమ చికిత్స!



ఈ ఫొటోను చూడండి. ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు. ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించు కుంటు న్నారు. 'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్. బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు. డయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు. ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది. బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చె?ారు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు. 10 వేల మందికి ఒక క్లినిక్.. బెంగళూరు జనాభా కోటీ ముప్పై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ?థమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన ?లనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో. బీపీ, షుగర్ బాధితులు.. 'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు. 70 రకాల పరీక్షలు.. అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు. 'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

# వారానికో బాతు గుడ్డు తినండి..!
## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల



కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..



ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్‌లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

# దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయులు

- అనంతారంలో మహనీయులు అంబేద్కర్, బాబుజగ్జీవన్ రామ్‌ల విగ్రహా విష్కరణ
- ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి :**
భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు క్యామ మల్లేష్, మహమ్మద్ ఇలియాస్‌లు హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ ఆర్థికవేత్తగా,ం ాజకీయవేత్త గా,సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు. మహనీయులు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు అని అన్నారు. అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు దళితులు గిరిజన వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక, సౌర్వభౌమాధికారాన్ని పట్టించుకునే వీలు కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అదేవిధంగా మరో మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని కొనియాడారు. బీహార్‌లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన బాబు జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడం హర్షణీయమన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని అన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పక్కిరు కొండల్ రెడ్డి, తోటకూర వెంకటేష్ యాదవ్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాహంగిర్, మాజీ ఎంపీపీ ఎర్రకలమ్మ శ్రీరాములు, గ్రామమాజీ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు, పల్లెపాటి రాజలింగం అశోక్, గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం


విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న భువనగిరి ఎమ్మెల్యే

## జనగణనతో పాటు కులగణన చేపట్టాలన్న నిర్ణయం పట్ల హర్షం

**మోత్కూరు :**
భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయంను స్వాగతిస్తూ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేసిన బీసీ జనగణనకు శాస్త్రీయత లేదని అన్నారు. బీసీల జనాభా తగ్గించి చూపించారని, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ జన గణన చేయలేదు కానీ ఇప్పుడు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటుని విమర్శించారు. మోదీ మాట ఇస్తే దేశమంతా నమ్ముతుందనీ, కేంద్రం చేసే కుల గణన బీసీలలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యా పరంగా, అలాగే వరంగా మారుతుందని కొనియాడారు. దేశ ప్రజలకు నిజమైన సామాజిక న్యాయం అందిస్తున్న పార్టీ ఒక్క బీజేపీ పార్టీయే అన్నారు.


ఎడ్ల రాము

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల్లో నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గుండు వెంకటనర్సు

**మోత్కూరు :**
గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి రాజకీయాలకు అతీతంగా ఇండ్లులేని పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదివారం ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇండ్లులేని పేదలందరికి ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాలలో వందల్లో లబ్ధిదారులు ఉంటే పదుల్లో ఇండ్లు కేటాయించి, ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఇండ్లను ప్రకటించుకుంటూ ఇండ్లు లేని నిరుపేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో సభలు పెట్టి ఇండ్లు లేని నిరుపేదల నుండి ధరఖాస్తులు స్వీకరించి, ప్రజాపాలన అందిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ప్రజల సమక్షంలో గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక చేయకుండా కమిటీల పేరుతో దొడ్డి దారిన తమ కార్యకర్తలను ఎంపిక చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత పదేండ్లుగా ఇండ్లులేని పేదలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, నిజాయితీగా అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనుకుంటే కమిటీలను రద్దు చేసి రాజకీయాలకు అతీతంగా గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక బాధ్యత అధికారులకే అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి టౌన్ :**
గత నాలుగు రోజుల నుండి అకాల వర్షాలు ఈదురుగాలులతో అటు రైతులను ఇటు ప్రజలను అతలాకుతులం అవుతున్నారు. తడిసిన వరి ధాన్యంతో పాటు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు హోర్డింగ్లు నేల మట్టమయ్యాయి. విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. అధికారులు పునరుద్ధరణ కోసం చురుకుగా పాల్గొని శ్రమిస్తున్నారు. భువనగిరి పట్టణంలో వర్షాలకు భారీ నష్టాన్ని చవిచూసింది, అందులో భాగంగా భువనగిరి పట్టణంలోని 26 వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నిషంగి భారతమ్మ ఇల్లు భారీ వర్షాలకు కూలిపోయిన విషయాన్ని వార్డు మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఆదివారం వారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం నుండి కూడా అధికారులతో మాట్లాడి సహాయం చేయిస్తానని హామీ ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ నాయకుడు భువనగిరి వెంకట రమణ, మైనారిటీ నాయకుడు యండి మజహార్, బెండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో సర్వీస్ రోడ్‌లను వెడల్పు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

**భువనగిరి:**
భువనగిరి పట్టణ శివారులోని చెరువు కట్ట నుంచి రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వరకు మరియు స్వర్ణగిరి టెంపుల్ నుండి టీచర్స్ కానీ వరకు ఉన్న సర్వీస్ రోడ్డును వెంటనే వెడల్పు చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించి అక్కడ జగరుతున్న ప్రమాదాలను అరికట్టాలని ఏఐటీయూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భువనగి రిలో స్వర్ణగిరి ఆటో యూనియన్ సభ్యుల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. మహాలక్ష్మీ పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్ టాల్మెంట్ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12000/-, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని అయన విమర్శించారు. 4 లేబర్ కోడ్‌లను 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అందులో ఆటో డ్రైవర్ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా గనబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎస్ కే కరీం, ఎస్ కే షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా మరిపల్లి జహంగీర్, సహాయ కార్యదర్శి దొంకేన శేఖర్, కోశాధికారి నీరుడి శేఖర్‌తో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

## యుపీఎస్సీ సివిల్స్ శిక్షణకు మైనార్టీ యువత నుంచి దరఖాస్తుల ఆహ్వానం

- ఈ నెల 24వరకు దరఖాస్తు చేసుకోవాలి
- స్టడీసర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమారెడ్డి

**భువనగిరి :**
మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ శిక్షణ కోసం జూన్ 5న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు స్టడీసర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమారెడ్డి తెలిపారు. మే 1నుంచి 24 వరకు అర్హులైన ముస్లీం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ మైనార్టీలు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశపరీక్ష జిల్లా కేంద్రాల్లోని మైనార్టీ గురుకుల పాఠశాలల్లో జరుగుతుందని మరిన్ని వివరాలకు 040-23236112 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ద్వార యుపీఎస్సీ సిస్యాట్ 2026 పరీక్ష కోసం 2025-26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణాకు చెందినా(100) మంది మైనారిటీ అభ్యర్థులకు (ముస్లీంలు, క్రైస్తవు లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పారశిలు) ఉచిత శిక్షణ అందించబడును. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించబడును. తల్లి దండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ.5.00లక్షలకు మించకుండా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను. ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉండును. యుపీఎస్సీ (సిఎస్ఎటి -2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెష నల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ http://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా తేది: 01.05.2025 నుంచి దరఖాస్తులు స్వీకరించబడును.దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ:24.05.2025, స్క్రీనింగ్ టెస్ట్ ప్రవేశ పరీక్షా 5.06.2025న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జిల్లా కేంద్రంలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించబడును. ఇతర వివరాలకు జిల్లా మైనా రిటీ సంక్షేమ శాఖ కార్యాలయం కలెక్టర్ ఆఫీస్ మొదటి అంతస్తు రూమ్ నెం.F -16 కు సంప్రదించగలరు. అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని కోరారు.


యూపీఎస్సీ లోగో

## అభినయ శ్రీనివాస్‌కు గద్దర్ ఐకాన్ అవార్డ్


అవార్డు అందుకుంటున్న అభినయ శ్రీనివాస్

**మోత్కూరు :**
ఉస్మానియా క్యాంపస్లో ఉదయించిన కిరణమా వంటి ఉద్యమ గీతాన్ని రాసి యావత్ తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి, మలిదశ తెలంగాణ సాంస్కృతికోద్యమంలో కీలక భూమిక పోషించిన మోత్కూర్ వాసీ అభినయ శ్రీనివాస్‌కు గద్దర్ ఐకాన్ - 2024 అవార్డు దక్కింది. హైదరాబాదులోని బిర్లా మందిర్ ప్రాంగణంలోని భాస్కర్ ఆడిటోరియంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన సాయి అలేఖ్య ఫౌండేషన్ వారి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అభినయ శ్రీనివాస్‌కు ఈ అవార్డును నిర్వాహకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి, తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, అవార్డులో కమిటీ అధ్యక్షురాలు అలేఖ్య, పలువురు తెలంగాణ రచయితలు, గాయకులు అశేష సంఖ్యలో హాజరై ఉద్యమ, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్‌ను అభినందించారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులు



మోటో అందజేస్తున్న రెడ్డబోయిన మహేష్, మంచాల అనిల్ కుమార్

**బీబీనగర్ :** బీబీనగర్ మండలం రాహీంఖాన్ గూడ గ్రామనికి చెందిన బీబీనగర్ మండల ఈనాడు రిపోర్టర్ రావుల నవీన్ కుమార్ ఉప్పల్ డిపో ఆకృతి టౌన్ షిప్‌లో నూతన గృహ ప్రవేశం సందర్భంగా గణపతి హోమం, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమానికి హాజరైన బీబీనగర్ పట్టణానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ బీబీనగర్ మండల అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్, జర్నల్ సెక్రటరీ మంచాల అనిల్ కుమార్ హాజరై మెమోటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## రైతులను ఇబ్బందీ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- భాజపా జిల్లా అధ్యక్షులు

**తుర్కపల్లి :**
ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నెల క్రితం అకాల వర్షాలతో ఇప్పటికే మండలంలో పంటలు దెబ్బతిని ఉన్న కొద్దిపాటి పంట తీసుకొచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోస్తే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల ముందు చూపు లేకుండా నిర్లక్ష్యంగా ధాన్యాన్ని కాంటా పెట్టక, హమాలీలను పెట్టక, ధాన్యం కొనుగోలు చేయక రైతులను నిలువెత్తు ముంచుతున్నారని అన్నారు. ఇకనైనా తక్షణమే కూలీలను సమకూర్చి ధాన్యమును కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందుబాటులోకి తెచ్చారని, అట్టి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బీజేపీ కుల గణన చేస్తాననడం దేశానికే ఆదర్శనీయమని అన్నారు. రైతులకు కావలసిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేంద్రం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, మేకల పాండు, రమేష్ నాయక్, కందుకూరి వేణు, చాంద్ పాషా, భాస్కర్, గుండెబోయిన మల్లేష్, ఆకుల భాస్కర్, మల్లేష్, తాడికొండ నరసింహులు, ఏషా బోయిన నాగరాజు, నల్ల మహేష్, ప్రకాష్, భాను, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

## మక్తఅనంతారం గ్రామంలో జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమం



ప్రారంభిస్తున్న పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, సత్తిరెడ్డి

**బీబీనగర్:** బీబీనగర్ మండలం మక్తాఅనంతరం గ్రామంలో జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సూరకంటి సత్తి రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్తి రెడ్డి, పల్లా భాస్కర్ రెడ్డి, శ్రీశైలం, ధర్నాబోయిన కిలందర్, ధర్నాబోయిన జంగయ్య, బింగి ఐలయ్య, బాలబోయిన బాలనర్సింహా గ్యార వెంకటేష్ ఎలిమినేటి బస్వా రెడ్డి ధర్నాబోయిన కిరణ్ బండ మీది వెంకటేష్ గౌడ్ కనకబోయిన నర్సింహా బుట్కూరి యాదయ్య, సాయిలు, రాములు, బిక్షపతి, బాలయ్య, సుగుణందా, శ్రీశైలం, కృష్ణ, మహేష్, గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు వర్మ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

**మోత్కూరు:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో-ఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం దాచారం గ్రామంలో భారత రాజ్యాంగ పరి రక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుందన్నారు. ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్స్ వివరిస్తూ, గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు సూరారం నవీన్ కుమార్, అండెం పిచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మంగ పండ్ల మల్లయ్య, కప్పల లింగయ్య, సూరారం నర్సయ్య, సాదుల అంజయ్య, జినుకుల మల్లయ్య, తాటిపాముల మహేందర్, నవీన్, బిక్షమయ్య, నాగరాజు, రవి, బుల్లెడ్ల స్వామి, సైదులు, బుచ్చయ్య, లక్ష్మయ్య, నరసయ్య, ప్రశాంత్, సురేష్, యాకు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నీట్ యు జి పరీక్షల




**జిల్లా లో నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ మే 4 :** ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల పగడ్బందిగా నిర్వహించినట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టినట్లు చెప్పారుతు విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో వుంచామని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో వుంచామని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించామన్నారు.మొత్తం 487 మంది అభ్యర్థులకు గాను 470 మంది హాజరినారని, ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు.

# భక్తుల కోసం..తగు ఏర్పాట్లు




**ఏడుపాయల ఈవో చంద్రశేఖర్**

**పాపన్నపేట,మే,4** వేసవి కాలం దృష్టా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల వనదుర్గా దేవస్థానం నందు తగు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.రాజగోపురం నుండి ఆలయం వరకు చలువ పందిళ్ళు,మ్యాట్,తాగు నీటి సరఫరా కై ప్రత్యేక ఏర్పాట్లు చేశామ న్నారు.భక్తులు పరిశు భ్రత పాటించాలని సూచి ంచారు.ప్లాస్టిక్ కవర్లు చెత్త డబ్బాలో వేయా లన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడు పాయల వనదుర్గమ్మ ఆలయానికి ఆదివారం సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఒడి బియ్యం, తలనీలాలు పలు మొక్కులు చెల్లించారు .చల్లంగా చూడమ్మా..వనదుర్గమ్మ తల్లి అని భక్తులు వేడుకున్నారు. అర్చకులు పార్థవ్ శర్మ,

# ఫెయిల్యూర్..
# ఓ పాజిటివ్ ఎనర్జీ



పాటల పోటీలో ఓటమి ఎదురైందని సంగీతాన్ని వదిలేసే అంత నిరాశ.. పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని జీవితాన్ని ముగించేంత తొందరపాటు.. ఓటమి భయంతో అసలు ప్రయత్నమే చేయని పిరికితనం..ఇలా ఓటమి వస్తూ వస్తూ తనతోపాటు చాలా వాటిని తీసుకొస్తుంది. వాటికి తలొగ్గితే జీవితం ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది. ఎదిరించి పోరాడితే విజయం వరిస్తుంది. ఇది తెలుసుకుంటే చాలు.. ఫెయిల్యూర్ ఓ పాజిటివ్ ఎనర్జీలా పనిచేస్తుంది అప్పుడెప్పుడో వచ్చిన పిల్ల జమిందార్ సినిమాలో హీరో నానితో రావు రమేష్ ఓ మాట అంటాడు. 'గెలుపు ప్రపంచానికి నిన్ను పరిచయం చేస్తే, ఓటమి ప్రపంచాన్ని నీకు పరిచయం చేస్తుంది' అని. నువ్వేంటో, నీ వారెవరో ఓడిపోతేనే తెలుస్తుంది. ఓటమిని ఓ పాజిటివ్ ఎనర్జీగా చూడగలిగితే మన విజయాన్ని ఎవరూ ఆపలేరు, చివరికి ఆ ఓటమి కూడా. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అన్నట్టుగా ఓడిపోతే పోయేదేం లేదు అహాలు, అహంభావాలు తప్ప. మనిషికైనా, మొక్కకైనా పోరాటమే ఊపిరి.ఓడినప్పుడే గెలుపు విలువ తెలుస్తుంది.కాళ్లుతడవకుండా నదిని, కండ్లు తడవకుండా కాపురాన్ని, ఓటమి తెలియకుండా జీవితాన్ని దాటలేం. అసలు ఎప్పుడూ ఓడిపోలేదంటే, కొత్తగా ఏదీ ప్రయత్నించలేదన్నమాట. పడిన ప్రతిసారి పైకి లేవడం కెరటం నైజం, ఓడిన ప్రతిసారి మళ్లీ ప్రయత్నించడం విజేత లక్షణం. సైకాలజీ ప్రకారం ఓటమి రెండు రకాలు. పాజిటివ్ ఫెయిల్యూర్, నెగెటివ్ ఫెయిల్యూర్. పాజిటివ్ ఫెయిల్యూర్ టీకా లాంటిది. అప్పటికప్పుడు నొప్పిగానే ఉంటుంది. ఒకటి రెండు రోజులు ఇబ్బందిగానే అనిపిస్తుంది. ఆ తర్వాత కంచుకోటలా మనల్ని కాపాడుతుంది. నెగెటివ్ ఫెయిల్యూర్ ఊబి లాంటిది. కూరుకుపోవడమే గానీ బయటపడే మార్గం ఉండదు. ఓటమికి బాధపడుతూ కూర్చుంటే, మళ్లీ మళ్లీ ఓడిపోతూనే ఉంటాం. ఇంకా ఇంకా కూరుకుపోతూనే ఉంటాం.తూకం రాయి..ఓడిపోయావంటే.. నువ్వేం సాధించలేదని కాదు, సాధించే దారిలో ఉన్నావని అర్థం. ఓడిపోయావంటే.. ఇక చాలు అని కానే కాదు, ఇంకాస్త కష్టపడితే మేలు అని అర్థం. ఓడిపోయావంటే.. దారి మూసుకుపోయిందని కాదు, వంద దారులు వేచి చూస్తున్నాయని అర్థం. ఓటమి నికార్సయిన తూకం రాయి. నీ వాపెంతో, బలమెంతో లెక్కేసి చెప్తుంది. నీలోని భ్రమల్ని, భయాల్ని, అజ్ఞానాన్ని, అహంభావాన్ని నిస్పాక్షికంగా ఎత్తి చూపుతుంది. ఏ సైకాలజిస్ట్ వేయలేనంత గొప్పగా నిన్ను బేరీజు వేస్తుంది.మేలు కోరే మందలింపు..ఓటమి ఎప్పుడూ నిన్ను ప్రేమ పూర్వకంగా హెచ్చరిస్తుంది. కాలేజీకి బైక్ మీద వెళ్తున్నప్పుడు జాగ్రత్త అని అమ్మ చెప్పినట్టు.. హాస్టల్లో దిగబెడుతున్నప్పుడు బాగా చదువుకో, తిండి తినకుండా ఉండకు అంటూ నాన్న చెప్పినట్టు .. వేళకు తినండి, బయట ఫుడ్డు తినొద్దు అంటూ ఊరికి వెళుతున్న భార్య చెప్పినట్టు.. ఫెయిల్యూర్ కూడా ప్రేమతో చిన్నా, పెద్ద హెచ్చరికలు చేస్తూనే ఉంటుంది. ఓటమి అనేది ప్రమాదం కాదు, ప్రమాద సూచిక. ఇప్పటికైనా మారకపోతే, నీ పద్ధతి మార్చుకోకపోతే 'ఇబ్బందుల్లో పడతావ్' జాగ్రత్త అంటూ చెప్పే ప్రేమ పూర్వక మందలింపు. ఇంత మొహమాటం లేని స్నేహితుడు, కచ్చితంగా తీర్పు ఇచ్చే విమర్శకుడు, తప్పు చేస్తే దండించే ఉపాధ్యాయుడు ఇంకెక్కడా దొరకడు. అందుకే ఓటమిని గౌరవించాలి, హుందాగా స్వీకరించాలి. ఇంకా చెప్పాలంటే పండగలా సెలెబ్రేట్ చేసుకోవాలి, ఫ్రెండ్స్‌కు ఫెయిల్యూర్ పార్టీ ఇవ్వాలి. పదిమందికీ తెలిసేట్టు ఫేస్‌బుక్‌లో పంచుకోవాలి.చీకటి ఉంటేనే..వందేండ్ల జీవిత ప్రస్థానంలో ఇది సక్సెస్ అని, ఇది ఫెయిల్యూర్ అని గిరి గీసి చెప్పడం కష్టమే. న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రాం అసలు ఓటమి అనేదే లేదు, ప్రతిదీ అనుభవమే అని చెప్తుంది. విజయం పరాజయం వెలుగు చీకటి లాంటివి. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుంది. ఓటమి ఉంటేనే విజయం అంటే ఏమిటో అర్థమవుతుంది. గెలుపోటములకు ఎవరి నిర్వచనం వారిదే. నువ్వు ఓడిపోయావ్ అని బంధువులు అంటే విశ్వసించకు, స్నేహితులు గేలి చేస్తే బాధపడకు, కొలీగ్స్ చిన్నబుచ్చినా పట్టించుకోకు. ఎవరి తక్కెడలోనో నువ్వెందుకు కూర్చుంటావ్.. ఎవరో కనిపెట్టిన కొలతలతో నిన్నెలా కొలుచుకుంటావ్! నీ మనసు చెప్తేనే నమ్ము. ఎందుకు ఓడిపోయావో నిజాయతీగా బేరీజు వేసుకో. తప్పుల్ని సరిదిద్దుకుంటూ విజయ తీరాలకు చేరుకో! ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకో.. ఓటమి పడవ ఉంటేనే విజయం ఒడ్డుకు చేరుతావని మర్చిపోకు.ఓడిపో.. వీలైనంత త్వరగా వీలైనంత చవగ్గా వీలైనంత సురక్షితంగా చివరిసారి అన్నంత గొప్పగా!రీస్టార్ట్ .. రీస్టార్ట్'12%ష్ట్ర% ఫెయిల్' సినిమా చూసే ఉంటారు కదా. అందులో హీరో ఫ్రెండ్ సివిల్స్ పరీక్షలో ఫెయిల్ అయినా పర్లేదు, రీస్టార్ట్ చేయమని చెప్తూ ఉంటాడు.. గుర్తుందా. ఓటమి కూడా అంతే, మళ్లీ కొత్తగా ప్రారంభించే అవకాశం ఇస్తుంది. తప్పుల్ని రివైండ్ చేయొద్దని, జీవితాన్ని రీస్టార్ట్ చేయమని చెప్తుంది. కొత్త పుస్తకం తెరిచినప్పుడు ఎంత కమ్మటి వాసన వస్తుంది.. కొత్త చొక్కా తొడుక్కునప్పుడు ఎంత హాయిగా ఉంటుంది.. కొత్త కారులో వెళుతుంటే ఎంత కులాసాగా ఉంటుంది.. ఓటమి తర్వాత మనం ప్రారంభించే కొత్త జీవితంలో కూడా అంతే తాజాదనం ఉంటుంది. ఓడిపోయిన తర్వాత మళ్లీ ప్రారంభం అంటే.. ఓటమికి కారణమైన బద్ధకాన్ని, అలసత్వాన్ని, భయాన్ని, అభద్రతాభావాన్ని కట్టెలు పేర్చి కాల్చేయడమే. ఆ బూడిదలో నుంచి కొత్త మనిషిగా అవతరించడమే.

# మామ పెళ్లికి వచ్చి బాలుడు మృతి



**చేగుంట,మే,4,** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మేనవ ూమ పెళ్లికి వచ్చి ఎనిమిది ఏండ్ల బాలుడు హార్వెస్టర్ కింద పడి మృతి చెందాడు చిన్న శంకరంపేట్ మండల్ శాలిపేట గ్రామానికి చెందిన.మాలే హర్షిత్.(8) తల్లిదండ్రులతో కలిసి మేనమామ పెళ్లి వేడుకలకు ఆరు రోజుల ముందు ఇబ్రహీంపూర్ కు వచ్చారు.పెళ్లి వేడుకలు మూడు రోజుల క్రితం మూగయ్యగా స్కూలు సెలవులు ఉండడం వలన మేనమామ ఇంట్లో ఉన్నాడు. ఈరోజు ఉదయం ఇంటిదగ్గర సి సి రోడ్డు మీద హార్వెస్టర్ రివర్స్ తీస్తున్న క్రమంలో వెనుక ఉన్న హర్షిత్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలనలో




**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.**

**మెదక్ రూరల్ మే 4 :** హవెళి ఘనపూర్ మండలంలోని కుచన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు, ముందుగా రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు రైతులతో మాట్లాడటంతో పాటు కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, ఇతర సౌక ర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు. . కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపారు ..రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకో వాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్య లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొను గోలుకేంద్రనిర్వాహకులుతదితరులుపాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ
## తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



పాల్గొన్న మెదక్ మాజీ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు



**మెదక్ రూరల్ మే 4** హవెలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దేవాయలంలో ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లా డుతూ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత స్వవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ని,ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు యామి రెడ్డి, సుభాష్ రెడ్డి,కిష్టా గౌడ్,సాప శ్రీనివాస్. కాయితీ దాసు. అరిగే పోచయ్య. సాప సత్తయ్య. కల్వకుంట్ల పోచయ్య.సాప సాయిలు, కాయితి శ్రీను శ్రీనివాస్, గోండ్ల సత్తయ్య. నర్ర బాలయ్య. గొండ్ల నాగరాజు. నర నరేష్ రౌతు ప్రతాప్ . ఏసు రెడ్డి,లింగ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సాప అంజయ్య గ్రామ గౌడ సంఘం నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షా.




**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్ మే 4** ఆదివారం రోజు మెదక్ లో జరిగిన నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రంను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుండే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సెంటర్ వద్ద సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష ముగిసి, పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

# అంత్యక్రియలకు..ఆర్థికసాయం



**పాపన్నపేట,మే,4.** మండల పరిధి లోని నార్సింగి గ్రామంలో శనివారం జరిగిన దురదృష్టకర సంఘటన బోద యాదయ్య అనే వ్యవసాయ కూలి జీవితం మీద విరక్తితో ఉరివేసుకొని చనిపోయాడు. ఈసంఘ టనతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆదివారం అంత్య క్రియలకు గ్రామం లోని దాతల నేతృత్వంలో వారి అంత్యక్రియలకు నాయకులు, యువకులు పోగుచేసిన రూ. 6.700 లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇందులో భాగంగా రైస్ మిల్ ఓనర్ నరేందర్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 5.000 ను ఊరటి నగేష్ తో పంపించడం జరిగింది.ఈసందర్భంగా నారా యణ గౌడ్,శ్రీరామ్ సత్యం,శ్రీరామ్ కుమార్, యాదగిరి గౌడ్,ఊరటి నగేష్ మాజీ ఎంపీటీసి నర్సింలు,చాకలి నర్సింలు,ఊరటి అశోక్, పుంటికూర దుర్గేష్ గౌడ్ రూ 2.000 ఆర్థిక సాయం చేశారు.

# తీవ్ర అనారోగ్యంతో మూడేళ్ల బాలిక..
# జైన మతాచారం 'సంతార'తో మృతి



**భోపాల్:** మూడేళ్ల బాలికకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. శస్త్రచికిత్సతో పాటు చికిత్సలు విఫలమ య్యాయి. దీంతో మరణం అనివార్యమని భావించిన ఆ బాలిక తల్లిదండ్రులు జైన మతాచారాన్ని పాటించారు. స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షగా పేర్కొనే 'సంతార' వల్ల ఆ చిన్నారి మరణించింది. మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. పియూష్, వర్ష జైన్ దంపతులు ఐటీ నిపుణులు. వారి మూడేళ్ల కుమార్తె వియానా జైన్‌కు గత ఏడాది డిసెంబర్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లుగా వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. ఆ చిన్నారికి నిర్వహించిన సర్జరీ విఫలమైంది.కాగా, ఆ కుటుంబం వారు సందర్శించారు. తల్లిదండ్రులైన పియూష్, వర్ష జైన్ అనుమతితో వారి కుమార్తె వియానా జైన్‌తో 'సంతార' ప్రతిజ్ఞ చేయించారు. దీంతో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్ష పాటించిన కొన్ని నిమిషాలకు ఆ చిన్నారి మరణించింది.మరోవైపు 'జైన ఆచారం 'సంతార'ను ప్రతిజ్ఞ చేసిన గుర్తించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛంద ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించిన ఈ జైన మతాచారం మరోసారి చర్చకు దారి తీసింది. కేవలం మరణానికి దగ్గరగా ఉన్నప్పుడు లేదా బాగా వృద్ధప్యంలో ఉండి మతాచారాలు పాటించలేనప్పుడు, నయం కాని రోగంతో బాధపడుతున్నప్పుడు మాత్రమే 'సంతార'ను ఆచరించాలని జైన మత గ్రంథాలు చెబుతున్నాయి కాగా, జైన మతాచారం 'సంతార' చట్టపరమైన సవాళ్లను కూడా ఎదుర్కొన్నది. సంతారను చట్టవిరుద్ధంగా పరిగణించాలని, భారత శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్ 306 ప్రకారం ఆత్మహత్యతో సమానం చేయాలని 2015లో రాజస్థాన్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్వచ్ఛందంగా జీవితాన్ని ముగించాలన్న నిర్ణయం స్వీయ హాని అని ఆరోపించింది. దానిని మతపరమైన ఆచారంగా సమర్థించలేమని కోర్టు పేర్కొంది.మరోవైపు రాజస్థాన్ హైకోర్టు తీర్పుపై జైన సమాజం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో నెల తర్వాత ఈ తీర్పు ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మత స్వేచ్ఛ రక్షణ కింద సంతారాను జైనులు కొనసాగించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది.

## జాయ సేనాపతి
# చారిత్రక కాల్పనిక నవల

ఆరోజు కాకతీయ సామ్రాజ్య చరిత్రలో మరపురాని మహోన్నతమైన, చరిత్రాత్మకమైన రోజు. భరతముని తర్వాత సంస్కృతంలో నాట్యకళపై జాయచోడుడు రచించిన 'నృత్త రత్నావళి', గేయ సాహిత్యంపై రచించిన 'గీత రత్నావళి', వాద్య సంగీతంపై రచించిన 'వాద్య రత్నావళి' అనే మూడు మహాగ్రంథాలను ఆవిష్కరించి.. గణపతిదేవునికి అంకితమిచ్చి జాతికి అందించిన మహాపర్వదినం.దండనాయకుడి ప్రకటన విన్న పురవాసులు గగ్గోలు పెట్టారు. అక్కడే నేలపై సాగిలపడి వేడుకున్నారు. చక్రవర్తి అలా క్షమించమని పురవాసులను అడగడం తామెప్పుడూ కనీవినీ ఎరుగమని కన్నీటి పర్యంతమయ్యారు. కేవలం దేవుడు తప్ప మానవమాత్రులు ఎవ్వరూ అలా ప్రజలను ప్రార్థించలేరని ముక్తకంఠంతో అన్నారు.ప్రకటన, దానిపై వచ్చిన ప్రజాస్పందన ఆయనకు చేరాయి. కాస్త స్థిమితపడ్డాడు.అయితే ఈసారి గణపతిదేవుడు కూలంకషంగా ఆలోచించి.. తెగించి ఓ నిర్ణయం తీసుకున్నాడు. రుద్రమదేవి పుట్టిన సమయాన చేసిన వారసత్వపు ప్రకటనకు మరింత పరిపుష్టి చేకూరుస్తూ.. రుద్రమదేవికి 'పట్టోధృతి' కార్యక్రమం కేతకిపురం ఏకవీరాదేవి ఆలయంలో జరిపించాడు. 'పట్టోధృతి' అంటే దాదాపుగా వారసునిగా సమానార్థం ఇచ్చే వైదికక్రతువు. పుట్టిన సమయంలో వారసుడిగా ప్రకటించిన దానికి ఈ పట్టోధృతి మరికొంత ఊతం ఇచ్చినట్లు. పట్టోధృతి పొందిన రుద్రమ ఆజ్ఞాపిస్తే.. అది గణపతి దేవులవారి ఆజ్ఞగానే అన్ని నియోగాల అధికారులు మన్నించసాగారు.ఇప్పుడు అందరి చూపూ మురారిపైనే. 'పట్టోధృతి' అంటే ఏమిటో అర్థమైందో లేదో తెలియదు కానీ.. ఆయన ఎప్పటిలాగే పకపకా నవ్వుతూ అక్కకు అభినందనలు చెప్పాడు. మంచి నిర్ణయం తీసుకున్న తండ్రిగారికి, వారికి సహకరించిన జాయచోడ మామకూ కృతజ్ఞతలు చెప్పాడు.ఈ సంఘటన జరిగిన తర్వాత మురారిదేవుడు.. మిత్రులను కలిసే మిషమీద అనుమకొండను వదిలాడు.ఎక్కడికి వెళ్లాడో తెలియదు. మళ్లీ ఏ ఉపద్రవం తెచ్చిపెట్టబోతున్నాడోనని నారాంబ, పురవీధులలో ఓ అశ్వం ఒంటరిగా, మెల్లగా పోతోంది. ఓరుగల్లు దాటింది. అనుమకొండలో ప్రవేశించింది. అటూఇటూ చూస్తూ చిన్ననాడు తిరుగాడిన ప్రదేశాలను పరికిస్తూ.. మనోఫలకం ముందు తిరుగాడుతున్న స్మృతులతో పరవశంగా స్పందిస్తూ సాగిపోతున్నాడా ఆశ్వికుడు.చుట్టుపక్కల నివాసాల చావడుల నుంచి ఆ మహాపురుషుడు రచించిన రూపకాలు, యక్షగానాలను విద్యార్థులు వల్లె వేస్తుండటం వినిపిస్తోంది. గుర్తించినవారు కైమోడ్పులిడగా శిరఃకంపనతో వాటిని అవధరిస్తూ చిరునవ్వుతో సాగిపోతున్న ఆ ఆశ్వికుడు.. అనుమకొండపురంలోని వీధివీధిలో కౌమారుడుగా తిరుగాడి పరవశించిన అరువది నాలుగేండ్ల నాట్యాచార్యుడు జాయచోడుడు.పోయిపోయి ఓ మహాభవంతి ముందు ఆగాడు. కాపలాదారు చూసి గుర్తించి ద్వారం తీయగానే లోపలినుంచి నివాసులు బిలబిలమంటూ బయటికి వచ్చి వినయంగా ఆహ్వానించారు.

# చెన్నైపై గెలుపు తర్వాత సెలబ్రేట్ చేసుకోని విరాట్ కోహ్లీ



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో ఆర్‌సీబీ కేవలం రెండు రన్స్ తేడాతో విజయం సాధించింది. ఈ సీజన్‌లో అత్యంత రసవత్తర విజయాల్లో నిలిచిన వాటిలో ఈ మ్యాచ్ కూడా ఒకటి. ఇంతటి విజయం తర్వాత కూడా ఆర్‌సీబీ స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ మాత్రం సెలబ్రేట్ చేసుకోలేదు. గెలుపు తర్వాత కోహ్లీ నిశ్శబ్దంగా మైదానం వీడిన దృశ్యాలు అభిమానుల్లో ఆందోళన రేకెత్తించాయి. ఆ తర్వాత ఒంటరిగా కూర్చున్న సన్నివేశాలతో సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి.

సాధారణంగా సరదాగా ఉండే కోహ్లీ ఈసారి ఎందుకు మౌనంగా కనిపించాడు. ఈ ప్రశ్న అభిమానులతో పాటు నెటిజన్లను కూడా తొలిచేస్తోంది. గెల్చిన తర్వాత విరాట్ కోహ్లీ మాత్రం సంతోషంగా కనిపించలేదు. కెమెరాలు అతన్ని మైదానం నుంచి నిశ్శబ్దంగా నడిచి వెళుతున్న విధానాన్ని చిత్రీకరించాయి. అందుకు సంబంధించిన వీడియో చూసిన అభిమానులు ఏమైంది విరాట్? ఈ రోజు పూర్తిగా వేరే మూడ్‌లో కనిపించావని ఓ అభిమాని ప్రశ్నించాడు. మరొకరు అతన్ని ఎవరో బాగా హర్ట్ చేశారని, ఇంత బలమైన వ్యక్తిని కూడా బ్రేక్ చేయడం ఎలా సాధ్యమని ఇంకొకరు పేర్కొన్నారు.కార్‌తో లింక్ఇటీవల నటి అవనీత్ కౌర్ తన కొత్త చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ క్రమంలో విరాట్ కోహ్లీ అవనీత్ ఫోటోను లైక్ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో అనేక మంది చూసి అతన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ గాసిప్‌ను అడ్డుకునేందుకు కోహ్లీ నా ఫీడ్‌ను క్లియర్ చేస్తున్నప్పుడు, ఇన్ స్టా అల్గారిథమ్ వల్ల ఒక పోస్ట్‌ను లైక్ చేసినట్లు అనుకోకుండా నమోదైందని స్పష్టం చేశాడు. దీని వెనుక ఎలాంటి ఉద్దేశం లేదని, దయచేసి ఊహాగానాలు చేయవద్దని కోరాడు. అయినప్పటికీ అనేక మంది మాత్రం కోహ్లీని ట్రోల్ చేశారు. ఈ క్రమంలోనే విరాట్ హర్ట్ అయి ఉంటాడని అభిమానులు భావిస్తున్నారు. అవనీత్ ఇంకా ఈ విషయంపై స్పందించనప్పటికీ, ఇన్‌స్టాగ్రామ్ లైక్ వివాదానికి మరింత ఊతమిచ్చింది.

అభిమానుల మద్దతుఈ వివాదాలు ట్రోల్స్ మధ్య కోహ్లీ అభిమానులు అతనికి మద్దతుగా నిలిచారు. “విరాట్ కోహ్లీ ఒక లెజెండ్. ఈ చిన్న చిన్న విషయాలు అతని గొప్పతనాన్ని తగ్గించవు. మేము మీతో ఉన్నాం,” అని ఓ అభిమాని రాశాడు. మరొకరు సోషల్ మీడియా ట్రోల్స్‌ను పట్టించుకోవద్దు విరాట్. నీవు ఎప్పటికీ మా హీరో,” అని ట్వీట్ చేశారు. మొత్తంగా ఈ సంఘటన కోహ్లీ జీవితంలో ఒక చిన్న అధ్యాయం మాత్రమే అయినప్పటికీ, సోషల్ మీడియా ఎలా చిన్న విషయాన్ని పెద్ద వివాదంగా మార్చగలదో నిరూపించిందని చెప్పవచ్చు. కోహ్లీ తన ఆటతో వ్యక్తిగత జీవితంతో ముందుకు సాగుతూ ఈ ట్రోల్స్‌ను అధిగమిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# అయ్యో.. భారతీయ డిజిటల్ కంటెంట్ క్రియేటర్ల పరిస్థితి ఇదా..

ప్రస్తుతం భారత్‌లో కంటెంట్ క్రియేటర్ల హవా నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా వీరిని రకరకాల కార్యక్రమాలతో ప్రోత్సహిస్తోంది. అనేక మంది యూట్యూబ్, ఇన్‌స్టా వంటి వేదికల ద్వారా డబ్బు సంపాదించడానికి ఉవ్విళ్లూరుతూ ఈ రంగంలో కాలుపెడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత కంటెంట్ క్రియేటర్ల సంపాదనపై బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఓ నివేదిక విడుదల చేసింది.ఈ నివేదిక ప్రకారం, భారత్‌లో సుమారు 2.5 మంది డిజిటల్ కంటెంట్ క్రియేటర్లు నిత్యం వీడియోలు అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే వీరిలో కేవలం 8 నుంచి 10 శాతం మంది మాత్రమే తమ కంటెంట్‌ను సరిగ్గా మానెటైజ్ చేసుకుని ఆదాయం పొందగలుగుతున్నారు. మిగతా అందరూ చాలా స్వల్పస్థాయిలో ఆదాయం పొందుతున్నారు. కొందరికి రిక్తహస్తాలే మిగులుతున్నాయి.కంటెంట్ క్రియేటర్లు ఎక్కువైపోవడమే ఈ పరిస్థితికి కారణం. వ్యూవర్స్‌ను ఆకర్షించేందుకు మిలియన్ల కొద్దీ కంటెంట్ క్రియేటర్లు ప్రయత్నిస్తున్నా కొందరు మాత్రమే సుస్థిర ఆదాయాన్ని పొందగలుగుతున్నారు. చాలా మందికి యాడ్‌లు, బ్రాండ్ స్పాన్సర్‌షిప్స్‌యే ప్రధాన ఆదాయ మార్గాలు. కానీ ఇవి టాప్ కంటెంట్ క్రియేటర్లకు ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి. కంటెంట్ క్రియేటర్ల మధ్య ఆదాయంలో తేడాలు కూడా భారీగా ఉంటున్నాయి. అధికశాతం కంటెంట్ క్రియేటర్లు ప్రస్తుతం



నెలకు రూ.18 వేలు సంపాదిస్తున్నారు. చిన్న స్థాయి కంటెంట్ క్రియేటర్ల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ3.8 లక్షలు. ఇక మిలియన్ మంది కంటే ఎక్కువ సబ్‌స్క్రైబర్లు ఉన్న వారు వీక్షకులను బాగా ఆకట్టుకుంటున్నారు. తమ కంటెంట్‌తో జనాలను కట్టిపడేస్తూ బ్రాండ్ అండార్స్‌మెంట్స్, ఇతర మార్గాల్లో నెలకు రూ.50 వేల కంటే ఎక్కువే సంపాదిస్తున్నారు. కానీ ఇలాంటి కంటెంట్ క్రియేటర్ల సంఖ్య చాలా తక్కువ. భారత్‌లో ప్రతి 1000 వ్యూస్‌కు యాడ్ ద్వారా వచ్చే ఆదాయం రూ.50 నుంచి రూ.200 మధ్య ఉంటోంది. అంటే లక్ష వ్యూస్ వచ్చినా కూడా ఆదాయం మాత్రం రూ.5500 నుంచి రూ.20 వేల మధ్యే ఉంటున్నట్టు నివేదికలో తేలింది.లైవ్ కామర్స్, వర్చువల్ గిఫ్టింగ్, సబ్‌స్క్రిప్షన్స్, అఫిలియేట్ మార్కెటింగ్ వంటివి మానెటైజేషన్ వ్యవస్థలో కొత్త మార్పులు తెస్తున్నట్టు కూడా బీసీజీ నివేదిక పేర్కొంది. యూట్యూబ్ లైవ్, మోజ్, షేర్‌చాట్ వంటివి క్రియేటర్లు ఫ్యాన్సు నుంచి టిప్స్ రూపంలో డబ్బులు పొందే అవకాశం కూడా కల్పిస్తున్నాయని బీసీజీ తెలిపింది. ప్రస్తుతం ఫ్యాషన్, బ్యూటీ, ఫుడ్, గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు వీక్షకులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఫైనాన్స్, విద్య, టెక్ రంగాలు.. టైర్ 2, టైర్ 3 నగరాల్లో పాప్యులర్ అవుతున్నాయి. భారత కంటెంట్ కారణంగా వినియోగదారులు సుమారు 350 నుంచి 400 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారని కూడా నివేదిక వెల్లడించింది. ఈ మొత్తం 2023 కల్లా 1 ట్రిలియన్ డాలర్లు చేరుకుంటుందని అంచనా వేసింది.ఇంతటి వ్యాపారం జరుగుతున్నా కంటెంట్ క్రియేటర్లకు మాత్రం కేవలం 20 నుంచి 25 బిలియన్లు మాత్రమే దక్కుతున్నాయి. వచ్చే పదేళ్లల్లో ఈ మొత్తం ఐదు రెట్లు కానుందని ఓ అంచనా. కంటెంట్ క్రియేషన్‌ను ఆదాయవనరుగా మార్చుకోవాలంటే కేవలం వ్యూస్ మాత్రమే టార్గెట్ చేయకుండా తమ వెంటే నడిచే నమ్మకమైన సబ్‌స్క్రైబర్లు, ఫాలోవర్లను పెంచుకోవాలి. కేవలం యాడ్స్ ఆదాయంపైనే ఆధారపడకుండా, ఇతర మార్గాలా ద్వారా ఆదాయం పెంచుకోవాలని నివేదిక సూచించింది.

# సెలవుల సంతోషానికి సురక్షిత రక్షణ..ట్రావెల్ ఇన్సూరెన్స్




సాధారణంగా అనేక మంది కూడా వీకెండ్ వస్తే చాలు టూర్లకు ప్లాన్ చేస్తుంటారు. మరికొంత మంది ప్రతి నెలలో కూడా లాంగ్ టూర్లకు వెళ్తుంటారు. అలాంటి సమయాల్లో అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరుగుతుంటాయి. రోడ్డు లేదా అగ్ని ప్రమాదం వంటివి జరుగుతుంటాయి. కానీ ఇలాంటి సమయంలో ముందుగానే ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ఎలాంటి భయాందోళన లేకుండా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు.వీటిని తీసుకోవడం ద్వారా అనేక సౌకర్యాలను పొందవచ్చని అంటున్నారు. ఈ క్రమంలో ఫ్లైట్ ఆలస్యం,లగేజ్ మిస్సింగ్, వైద్య అత్యవసర పరిస్థితి వంటి సమస్యలు ఎప్పుడైనా తలెత్తవచ్చు. ఇటువంటి సందర్భాల్లో ట్రావెల్ ఇన్సూరెన్స్ మీకు రక్షణ కల్పిస్తుందని చెబుతున్నారు. చాలా మంది పర్యాటకులు దీనిని పట్టించుకోకపోయినా ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఇది చక్కగా ఉపయోగపడుతుంది.ట్రావెల్ ఇన్సూరెన్స్ మీ ప్రయాణంలో మనశ్శాంతిని అందిస్తుంది. ఇది కేవలం మీ ట్రావెల్ ఇన్వెస్ట్‌మెంట్‌ను రక్షించడమే కాకుండా, అనుకోని పరిస్థితుల్లో మీకు ఆర్థిక భద్రతను కూడా అందిస్తుంది. ట్రావెల్ ఇన్సూరెన్స్ ద్వారా మీ జీవితంలో అనుకోనివి జరిగినప్పుడు మీకు రక్షణ కవచం పనిచేస్తుంది. కాబట్టి, మీ బ్యాగ్‌లు సిద్ధం చేసుకునే ముందు ట్రావెల్ ఇన్సూరెన్స్‌ను మీ ప్రయాణ ప్రణాళికలో భాగం చేసుకోండి. కొంచెం ప్లాన్ చేయడం ద్వారా మీరు భవిష్యత్తులో పెద్ద ఒత్తిడుల నుంచి తప్పించుకోవచ్చు.

అప్పుడప్పుడు మీరు నెలల తరబడి మీ సెలవులను ప్లాన్ చేస్తారు. కానీ చివరి నిమిషంలో మీ కుటుంబ పరిస్థితి కారణంగా రద్దు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో రీఫండ్, ఎయిర్‌లైన్ టికెట్లు, హోటల్ రిజర్వేషన్ వంటి వేల లేదా లక్షల రూపాయల మొత్తాన్ని మీరు ట్రావెల్ ఇన్సూరెన్స్ చేసుకుంటే కవరేజ్ చేసుకోవచ్చు. దీంతోపాటు వైద్య అత్యవసర పరిస్థితుల నుంచి కూడా రక్షించుకోవచ్చు.సాధారణ హెల్త్ ఇన్సూరెన్స్ కవర్ చేయని దేశంలో మీరు అనారోగ్యానికి గురైతే లేదా గాయపడితే, ఆసుపత్రి బిల్లులు భారీగా ఉండవచ్చు. ట్రావెల్ ఇన్సూరెన్స్ ఇలాంటి వాటిని కవర్ చేస్తుంది. అత్యవసరంగా ఆసుపత్రిలో చేరికలు, డాక్టర్ సందర్శనలను కవర్ చేయడం ద్వారా మీకు రక్షణ కల్పిస్తుంది. ఇది మీ ఆందోళనలను తొలగించి, అనుకోని పరిస్థితులతో వ్యవహరించడానికి బదులుగా జ్ఞాపకాలను సృష్టించడంపై దృష్టి పెట్టేలా చేస్తుంది.ఎంచుకోవడం ఎలాట్రావెల్ ఇన్సూరెన్స్ ఎంచుకునేటప్పుడు, మీ ప్రయాణ రకం, గమ్యస్థానం, వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి. కొన్ని ఇన్సూరెన్స్ పాలసీలు వైద్య అత్యవసర పరిస్థితులపై ఎక్కువ దృష్టి పెడితే, మరికొన్ని ట్రిప్ రద్దు లేదా సామాను కోల్పోవడంపై ఎక్కువ కవరేజ్ అందిస్తాయి. మీరు సాహస ప్రయాణాలకు వెళుతున్నట్లయితే, హైకింగ్ లేదా స్కీయింగ్ వంటి కార్యకలాపాలను కవర్ చేసే పాలసీని ఎంచుకోండి. అంతేకాకుండా పాలసీని కొనుగోలు చేసే ముందు దాని చదవండి.


# ఇప్పటికీ జనాల వద్ద రూ.2 వేల నోట్లు ఆర్బీఐ

ఇంటర్నెట్ డెస్క్: సుమారు రెండేళ్ల క్రితం భారతీయ రిజర్వ్ బ్యాంకు రూ.2 వేల నోటును ఉపసంహరించింది. అయితే, ఇప్పటికీ జనాల వద్ద రూ.6,266 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు ఉన్నట్టు ఆర్‌బీఐ పేర్కొంది. 2023 మే 19న ఆర్బీఐ ఈ నోట్లను ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే.ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం, నోటు ఉపసంహరణ ప్రకటన సమయంలో ప్రజల వద్ద రూ.3.56 లక్షల విలువైన రూ.2 వేల నోట్లు ఉన్నాయి. ఏప్రిల్ 30 నాటికి అవి రూ.6,266 కోట్లకు పడిపోయాయి. చెలామణిలో ఉన్న మొత్తం రూ.2 వేల నోట్లలో రూ.98.24 శాతం ప్రజలు తిరిగిచ్చేశారని ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం 2023 అక్టోబర్ 7తోనే ముగిసింది. అయితే, ఆర్బీఐ ఆఫీసుల్లో ఈ నోట్లను మార్చుకుని తమ అకౌంట్లల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం ఇప్పటికీ ఉంది. మొత్తం 19 ఆర్‌బీఐ కేంద్ర



కార్యాలయాల్లో ఈ సదుపాయం ఉంది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను రూ.2 వేల నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఆర్బీఐకి పంపించే అవకాశం కూడా ఉంది.నోట్ల డీమోనెటైజేషన్‌లో భాగంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు 2016 నవంబర్ 8న రూ. వేల నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బ్లాక్ మనీ, అవినీతి, నకిలీ కరెన్సీలకు బ్రేకులు వేసేందుకు ప్రభుత్వం నోట్ల రద్దు ప్రకటించింది. అయితే, నోట్ల రద్దుతో వచ్చే కరెన్సీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ కొత్త పెద్ద నోట్లను ప్రవేశపెట్టింది. కొత్త మహాత్మా గాంధీ సిరీస్ నోట్లలో భాగంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో ఈ నోటును ప్రభుత్వం విడుదల చేసింది.దేశ అవసరాలకు సరిపడా ఇతర డినామినేషన్‌ల కరెన్సీ నోట్లు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం రూ.2 వేల నోటును సర్క్యులేషన్ నుంచి ఉపసంహరించుకుంది. మరోవైపు, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు కూడా అనేక చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యూపీఐ ఆధారిత చెల్లింపులు వేగంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి ఇతర దేశాల్లో కూడా ప్రాచుర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తోంది.

# ఐదు ప్రముఖ బ్యాంకులపై ఆర్బీఐ భారీ ఫైన్..




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలోని ఐదు ప్రముఖ బ్యాంకులపై భారీ జరిమానాలు విధించింది. ఈ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉన్నాయి. ఈ ఐదు బ్యాంకులపై మొత్తం రూ.2.52 కోట్లకు పైగా జరిమానా పడింది. సైబర్ సెక్యూరిటీ, కస్టమర్ సర్వీస్ వంటి అంశాల్లో ఈ బ్యాంకులు నియమాలను ఉల్లంఘించిన క్రమంలో ఆర్బీఐ ఫైన్ వేసింది. ఈ క్రమంలో బ్యాంకులు నియమాలను సరిగ్గా పాటించని విషయాలపై ఆర్బీఐ ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూనే ఉంది. ఈ బ్యాంకుపై రూ. 97.80 లక్షల జరిమానా విధించారు. సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్, నిబంధనలు, క్రెడిట్/డెబిట్ కార్డ్ జారీలో నియమాలను పాటించలేదని గుర్తించింది. ఈ లోపాలు కస్టమర్ల డేటా భద్రతను ప్రభావితం చేస్తాయని తెలిపింది.బ్యాంక్ ఆఫ్ బరోడా: ఈ బ్యాంకుకు రూ. 61.40 లక్షల జరిమానా పడింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, కస్టమర్ సర్వీస్ నిబంధనలను అనుసరించలేదని తెలిపింది. ఈ క్రమంలో కస్టమర్లకు అందించే సేవల్లో లోపాలు ఉన్నాయని గమనించారు. బ్యాంకుపై రూ. 31.80 లక్షల జరిమానా విధించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా వ్యవసాయ రుణాలకు సంబంధించిన వడ్డీ సబ్సిడీ స్కీమ్ నిబంధనలను పాటించలేదని గుర్తించింది.బ్యాంక్ 31.80 లక్షల జరిమానా పడింది.

## రాణించిన కేకేఆర్ బ్యాటర్లు.. రాజస్తాన్ టార్గెట్ ఎంతంటే



బ్యాటర్లందరూ తమ వంతు పాత్ర పోషించి పరుగులు చేయడంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రత్యర్థి ముందు భారీ టార్గెట్ ఉంచింది. ఈ రోజు ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్తాన్ రాయల్స్ జట్లు తలపడుతున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్ దిగిన కేకేఆర్ బ్యాటర్లు అందరూ సమష్టిగా రాణించారు. అండ్రూ రస్సెల్ (57) హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ సునీల్ నరైన్ (11) రెండో ఓవర్లోనే అవుటయ్యాడు. అయితే మరో ఓపెనర్ (35), కెప్టెన్ రహానే (30) చక్కగా రాణించి రెండో వికెట్‌కు 50 పరుగులకు పైగా జోడించాడు. వీరు అవుటైన తర్వాత బరిలోకి దిగిన రస్సెల్ అర్ధశతకం సాధించగా, రఘువంశీ (44) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో రింకూ సింగ్ (19) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది.

రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, యుధ్వీర్ సింగ్, తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ తీశారు. రాజస్తాన్ రాయల్స్ ముందు కోల్‌కతా 207 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. ఈ మ్యాచ్‌లో ఆర్ఆర్ గెలవాలంటే బ్యాటర్లందరూ సమష్టిగా రాణించాల్సిందే. ఆర్ఆర్ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు దాదాపు దూరమైన సంగతి తెలిసిందే.

## ధర్మశాలలో పోరు.. ఇరు జట్లలో కీలక ఆటగాళ్లు వీరే




ఐపీఎల్‌లో ఇప్పటికే 50కు పైగా మ్యాచ్‌లు పూర్తయ్యాయి. రెండు జట్లు ఇప్పటికే అధికారికంగా ఈ సీజన్ ప్లే ఆఫ్స్‌కు దూరమయ్యాయి. మరో జట్టు కూడా అదే బాటలో సాగుతోంది. ఈ నేపథ్యంలో మరో కీలక పోరుకు ధర్మశాలకు వేదిక కానుంది. పంజాబ్ కింగ్స్ జట్టుతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్ ఈ రోజు ధర్మశాల వేదికగా ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ ఆరు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. మరోవైపు ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన లఖ్‌నవూ ఐదు మ్యాచ్‌ల్లో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లు ఈ రోజు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువ కావాలని ప్రయత్నిస్తున్నాయి.పంజాబ్ జట్టు ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. అలాగే ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా స్థిరంగా రాణిస్తున్నాడు. నేహాల్ వధేరా, జాస్ ఇంగ్లీష్ కూడా కీలక పరుగులు చేస్తున్నారు. ఇక, బౌలింగ్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్, ఛాహల్, ఒమర్జాయ్ లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేస్తున్నారు. మరోవైపు ఓపెనర్లు మిచెల్ మార్ష్, మార్‌క్రమ్‌తో పాటు నికోలస్ పూరన్‌పైనే లఖ్‌నవూ ఎక్కువగా ఆధారపడుతోంది. వారి విఫలమైతే తర్వాతి వారు కూడా చేతులెత్తేస్తున్నారు.

## పంజాబ్ లక్నో మ్యాచులో గెలిచిదేవరు ఇరు జట్లకు చాలా కీలకం



ఐపీఎల్ 18వ సీజన్ క్రమంగా చివరి దశకు చేరుతుంది. ఈ సీజన్‌లో 54వ మ్యాచ్‌లో నేడు పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలప డనున్నాయి. ఈ మ్యాచ్ ధర్మశాలలోని స్టేడియంలో రాత్రి 7.30 గంటలకు జరగనుంది. పంజాబ్ రెండో సొంత మైదానం ధర్మశాలలో జరుగుతున్న తొలి మ్యాచ్ ఇది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 గెలిచి 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 13 పాయింట్లతో, పంజాబ్ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.అదే సమయంలో రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆడిన 10 మ్యాచ్‌ల్లో లక్నో 5 గెలిచి, 5 ఓడి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది. అయితే ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ఇరు జట్లకు కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధిస్తే ఈ జట్లు ప్లేఆఫ్స్‌లో స్థానాన్ని దక్కిచుకుంటాయి. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు పంజాబ్, లక్నో మధ్య 4 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో పంజాబ్ జట్టు 3 మ్యాచ్‌ల్లో ఓటమి చెందగా, ఒకే ఒక్క మ్యాచ్‌లో గెలిచింది. కానీ ఈ జట్ల ఫఆం పరిశీలిస్తే ఆదివారం ధర్మశాలలోని చిన్న మైదానంలో రెండు జట్ల మధ్య గట్టి పోటీ ఉండేలా కనిపిస్తోంది. పిచ్ రిపోర్ట్ప్రపంచంలోని అత్యంత అందమైనది ధర్మశాలలోని స్టేడియం. ఇక్కడి బౌన్సీ పిచ్‌పై, బ్యాట్స్‌మెన్ షార్ట్ బౌండరీలను సద్వినియోగం చేసుకుంటూ పరుగులు చేయవచ్చు. ఈ మైదానంలో ప్రస్తుత సీజన్‌లో ఇది మొదటి మ్యాచ్ కావడం విశేషం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు ఇక్కడ 13 మ్యాచ్‌లు జరిగాయి. ఈ మైదానంలో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు పెద్ద స్కోర్ చేస్తుంది. ఈ మైదానంలో లక్ష్యాన్ని ఛేదించడం కొంచెం కష్టంగా ఉంటుంది.

## ఆర్సీబీ వర్సెస్ సీఎస్‌కే మ్యాచ్‌లో అద్భుతం



నాలుగో స్థానంలో బ్యాటింగ్ మొదలెట్టిన తరువాత రవీంద్ర జడేజా బ్యాటింగ్‌లో దూకుడు పెరిగిందని చెప్పక తప్పదు. పామ్‌లోకి వచ్చిన అతడు చక్కటి షాట్స్ ఆడుతూ స్టేడియంలో జనాలను కేరింతలు కొట్టిస్తాడు. అయితే, నిన్న ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో అతడు కొట్టిన సిక్స్ ఈ సీజన్‌కే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటివరకూ అంతటి భారీ సిక్స్ చూడని అభిమానులు సంబరంతో స్టేడియంను హోరెత్తించారు17 ఓవర్‌లో ఈ అద్భుత దృశ్యం కనిపించింది. ఈ ఓవర్ లుంగి ఎంగిడి వేసి ఫుల్ టాస్ బంతికి జడేజా భారీ సిక్స్‌గా మలిచాడు. డీప్ స్క్వే లెగ్ వైపు భారీ షాట్ ఆడాడు. దీంతో, బంతి ఏకంగా 109 మీటర్లకు చేరుకుంది. దీంతో, ఈ సీజన్‌లో భారీ సిక్సర్లు బాదిన బ్యాటర్లలో తొలి స్థానంలో నిలిచాడు. హైన్‌రిచ్ క్లాసెన్‌ను ఓవర్ టేక్ చేశాడు. క్లాసెన్ 107 మీటర్ల భారీ సిక్స్ చేయగా ఆ తరువాతి స్థానాల్లో ఆడ్రే రస్సల్ (106మీటర్లు), అభిషేక్ శర్మ(106 మీటర్లు), ఫిల్ సాల్ట్ (105మీటర్లు) ఉన్నారు.ఇక నిన్నటి ఆర్సీబీ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ అభిమానులను ఉర్రూతలూగించిన విషయం తెలిసిందే.

### రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ఊపు

## ఆర్ఈఐటీల ద్వారా పెట్టుబడికి భరోసా



ప్రస్తుత రోజుల్లో ఎవరైనా తమ భూమిని జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో కొనుగోలు చేయాలని కోరుకుంటూ ఉంటారు. ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న భూములు కొనుగోలు ఆసక్తి చూపుతారు. అయితే వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇలాంటి సమయంలో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు పెట్టుబడిదారులకు మంచి ఎంపికగా నిలుస్తున్నాయి. మంచి ప్రదేశంలో ఆఫీస్, రిటైల్ స్థలాల్లో ఈ స్కీమ్ ద్వారా గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ చేయవచ్చు. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే వివిధ రంగాల్లో ఆదాయాన్ని సృష్టించే రియల్ ఎస్టేట్‌ను కలిగి ఉన్న, నిర్వహించే లేదా ఆర్థిక సహాయం చేసే సంస్థ. ఆర్ఈఐటీలు అంటే రియల్ ఎస్టేట్ కోసం మ్యూచువల్ ఫండ్‌లుగా నిపుణులు అభివర్ణిస్తారు. భారతదేశంలో ఆర్ఈఐటీలు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ద్వార నియంత్రణలో ఉంటాయి. అలాగే వాటి ఆస్తుల్లో కనీసం 80% పూర్తయిన, ఆదాయాన్ని సృష్టించే ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలి. వాణిజ్య కార్యాలయ స్థలాలు, షాపింగ్ మాల్స్, గోడౌన్స్, హోటళ్లు వంటి వాటిల్లో పెట్టుబడికి అవకాశం ఉంటుంది. ఆర్ఈఐటీలు ఈ ఆస్తుల అద్దెదారుల నుంచి అద్దెను వసూలు చేస్తాయి. ఆ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని వారి యూనిట్ హోల్డర్లకు పంపిణీ చేస్తాయి. ఆర్ఈఐటీలు ప్రధానంగా వారు నిర్వహించే ఆస్తుల నుంచి అద్దె, లీజు ఒప్పందాల ద్వారా ఆదాయాన్ని పొందుతాయి. ఈ ఆదాయం పెట్టుబడిదారులకు ఈ రూపంలో పంపిణీ చేస్తాయి.



## బ్యాగ్రౌండ్ లేకున్నా... తనదైన శైలిలో సినిమాలు...

సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన డేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి.. ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీలో కీలకపాత్ర పోషించింది. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే.



## ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉంది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో" అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. "మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. 'సీతారామం' తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు" అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ నటిస్తున్నారు.



## అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్

దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

## అనారోగ్యం వల్ల ఒక్కోసారి వైవాహిక జీవితంలో భారీ మూల్యం

### విడాకులపై సమంత కామెంట్

అక్కినేని నాగచైతన్య, సమంత 2017లో ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంట... 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య 'తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ'ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు తీసుకున్నాం' అని స్పష్టం చేశాడు. తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాలను వివాహం చేసుకున్న నాగచైతన్య 'తండేల్' విజయంతో ముందుకు సాగిపోతున్నాడు. అలానే... సమంత విడాకుల అనంతరం వెబ్ సీరిస్ మీద దృష్టి పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని నటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాతగానూ తన సత్తాను చాటాలని తహతహలాడుతోంది.



## ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్

నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు', 'ది రాజాసాబ్'తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. 'హరిహర వీరమల్లు' లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే 'ది రాజా సాబ్' చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం" అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా" అని అన్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com